RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 36 | శనివారం, మార్చి 02, 2024 | పేజీలు : 4

## డిగ్రీ కళాశాలల యాజమాన్య నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్: తెలంగాణ డిగ్రీ అండ్ పిజి కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీధర్ రావు, పరమేష్ ఉపాధ్యక్షులుగా నారాయణ గౌడ్, రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా యాద రామకృష్ణ, కోశాధికారిగా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. ఈ సమావేశంలో పూర్వ అధ్యక్షులు ప్రకాష్, గింజల రమణా రెడ్డి, సుందర్ రాజ్, కార్యదర్శులు హరిస్మరణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గృహ జ్యోతి పథకం ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం అట్టహాసంగా ప్రారంభించింది. శుక్రవారం వినియోగదారులకు జీరో బిల్లులు జారీకి శ్రీకారం చుట్టింది. ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు రేవంత్ సర్కార్ నడుం బిగించింది. తెల్లరేషన్ కార్డులు కలిగి ఉండి, ఆధార్ కార్డులతో అనుసంధానం చేసి,ప్రజాపాలన సమయంలో పథకానికి దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు నెలవారీ వినియోగం 200 యూనిట్ల లోపు ఉంటే జీరో బిల్లులు జారీ చేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో మంత్రులతో పాటు, స్థానిక ఎమ్మెల్యేలు పథకం ప్రారంభించి ప్రభుత్వం పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని వాగ్దానం చేశారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంగా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి



జీరో బిల్ తీసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తామని, విపక్ష పార్టీలు చేసే విమర్శలు నమ్మవద్దని, రాజకీయ లబ్ధి కోసం పాకులాడే నాయకులను వచ్చే ఎన్నికల్లో అడ్రస్సు లేకుండా చేయాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## బెంగళూరు కేఫ్‌లో....

# బాంబు పేలుడు

బెంగళూరు: నగరంలోని వైట్‌ఫీల్డ్‌కు చెందిన బ్రూక్‌ఫీల్డ్ ప్రాంతంలోగల ప్రముఖ హోటల్ రామేశ్వరం కేఫ్‌లో శుక్రవారం పేలుడు సంభవించి 9 మంది గాయపడ్డారు. తొలుత ఈ ప్రమాదానికి ఎల్‌పిగ్లీకేజి కారణమని భావించినప్పటికీ ఆ అవకాశం లేదని అగ్నిమాపక శాఖ తోసిపుచ్చింది. ఘటనా స్థలంలో ఒక మహిళకు చెందిన హ్యాండ్‌బ్యాగ్ లభించిందని, పేలుడుకు అసలు కారణాన్ని నిర్ధారించే ప్రయత్నంలో ఫోరెన్సిక్ బృందాలు ఉన్నాయని ఆ శాఖ అధికారులు తెలిపారు. పేలుడులో గాయపడిన వారిలో ఇద్దరు సిబ్బంది, ఏడుగురు కస్టమర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిని నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేర్పించి చికిత్స అందచేస్తున్నారు. కేఫ్‌లో మహిళ తెచ్చిన బ్యాడులోనే పేలుడు సంభవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేఫ్ లోపల, వెలుపల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సిసి టివి ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల దిగ్బంధంలో ఉన్న కేఫ్‌ను కర్నాటక డిజిపి అలోక్ మోహన్, బెంగళూరు పోలీసు కమిషనర్ బి దయానంద పరిశీలించారు. ఎన్ఐఎ, ఐబి అధికారులకు సమాచారం అందచేసినట్లు డిజిపి తెలిపారు. మధ్యాహ్నం 1.08 గంటలకు కేఫ్‌లో ఎల్‌పిజి లీకేజి



జరిగినట్లు తమకు ఫోన్ కాల్ వచ్చిందని కర్నాటక రాష్ట్ర అగ్నిమాపక, అత్యవసర సర్వీసుల శాఖ డైరెక్టర్ టిఎన్ శివశంకర్ తెలిపారు. అక్కడకు చేరుకున్న తమ అధికారులు, బృందాలకు మంటలు కనిపించలేదని ఆయన చెప్పారు. కేఫ్‌లో మరో ఆరుగురితో కలసి కూర్చుని ఉన్న ఒక మహిళ వెనుక పెట్టిన బ్యాగులో పేలుడు జరిగిందనిఆయన చెప్పారు. ఆ బ్యాగులో ఉన్న పదార్థం వల్లే పేలుడు సంభవించి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఆ బ్యాగు ఎవరిదో ఇంకా నిర్ధారణ కాలేదని ఆయన చెప్పారు. గాయపడిన వారిలో బ్యాగు సమీపంలో కూర్చుని ఉన్న మహిళ కూడా ఉందని, ఆమెకు ఆసుపత్రిలో చికిత్స అందుతోందని ఆయన తెలిపారు. కేఫ్‌లో వంట గ్యాసు సిలిండర్ లీకేజీ అయ్యే అవకాశమే లేదని ఆయన చెప్పారు. తాను, ఇతర అధికారులు ఆ ప్రదేశాన్ని పరిశీలించామని, ఎల్‌పిజి సిలిండర్ నుంచి గ్యాస్ లీకైన ఆనవాళ్లు ఏవీ కనిపించలేదని ఆయన అన్నారు.

వైట్‌ఫీల్డ్‌లోని బ్రూఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కేఫ్ సాధారణంగా మధ్యాహ్నం సమయంలో రద్దీగా ఉంటుంది. సమీపంలోని ఐటి కార్యాలయాలు, ఇతర కార్యాలయాలలో పనిచేసే సిబ్బంది ఇక్కడకే లంచ్‌కు వస్తుంటారు.

## మేడిగడ్డ బరాజ్‌ను రిపేర్ చేసి రైతులకు...

# నీళ్లు అందిస్తాం

## : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మేడిగడ్డ బరాజ్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నెల రోజుల్లో నివేదిక అందజేస్తుందని, దాని ఆధారంగా బరాజ్‌కు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన సచివాయంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఎల్ అండ్ టీ సంస్థ మేడిగడ్డ కట్టిందనే రికార్డుల్లో ఉన్నదని, వేరే సబ్ కాంట్రాక్టర్ల పేర్లు లేవని అన్నారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థకు రూ.400 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉంచామని తెలిపారు. తాను శనివారం ఢిల్లీ వెళ్తున్నానని, మేడిగడ్డ అంశంపై పలువురు నిపుణులను, అధికారులను కలుస్తానని చెప్పారు. మేడిగడ్డపై తాము సమాచారంగానీ, పత్రాలుగానీ ఇవ్వలేదని జలశక్తిశాఖ సలహాదారు వెదిరె శ్రీరాం చెప్పడం అవాస్తవమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్ అందిందని, చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్

## : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి, 1 :** త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టి ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను తెరిచామని, ప్రజా భవన్‌ను ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనువుగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ పరిస్థితి, సాగునీటి రంగం పరిస్థితిపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు.

రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, రమ మేల్కొటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ పురుషోత్తం, గాదె ఇన్నయ్య, తదితర ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.



**కౌలు రైతుల రక్షణకు అఖిలపక్ష సమావేశం..**

కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని రేవంత్ చెప్పారు. అందరి సూచనలు, సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలనే ఆలోచనలను పంచుకున్నారు. రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని, రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు.

## మోడీ గ్యారంటీపై...

# దేశానికి విశ్వాసం

బర్వాడ (జార్ఖండ్): ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం జార్ఖండ్ ధన్‌బాద్‌లో ఎన్నికల శంఖం పూరించారు. దేశం మోడీ గ్యారంటీపై ఆధారపడినందున రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఎ 400 సీట్లు



గెలుపొందుతుందని మోడీ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి 'జల్ జీవన్ మిషన్', 'ఆవాస్ యోజన' పథకాల అమలుకు అడ్డంకులు సృష్టిస్తున్నదని కూడా ప్రధాని ఆరోపించారు.

బర్వాడలో 'విజయ్ సంకల్ప్ ర్యాలీ'లో మోడీ ప్రసంగిస్తూ, 'దేశానికి మోడీ గ్యారంటీపై విశ్వాసం ఉన్నందున రానున్న లోక్‌సభ ఎన్నికలలో అబ్‌కీ బార్ 400 పర్ (ఈదఫా మేము 400 పైచిలుకు సీట్లు గెలుపొందుతాం). ఇతరుల నుంచి ఆశలు అన్నీ ముగిసే చోట మోడీ గ్యారంటీ మొదలవుతుంది' అని చెప్పారు. 'సింద్రీ ఎరువుల కర్మాగారం, ఉత్తర కరణ్‌పురా విద్యుత్ ప్రాజెక్ట్ వంటి ప్లాంట్‌ల పునఃప్రారంభం మోడీ గ్యారంటీ వల్ల నెరవేరిందనడానికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమిపై మోడీ తీవ్రంగా విరుచుకుపడుతూ, అది రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు.

'ఝూర?ండ్ నుంచి స్వాధీనం చేసుకున్న నోట్ల భారీ కట్టలు వంటివి నేను చూడలేదు. ప్రజల వద్ద నుంచి దోచుకున్న డబ్బు ఎంత అయినా వారికి వాపసు చేయవలసిందే. అది మోడీ గ్యారంటీ' అని ఆయన చెప్పారు.

# బిఆర్ఎస్‌కు షాక్...


## బిజెపిలో చేరిన ఎంపి బిబి పాటిల్



**న్యూఢిల్లీ మార్చి, 1 :** పార్లమెంట్ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. బిఆర్ఎస్ ఎంపిలు ఒక్కొక్కరుగా పార్టీకి రాజీనామా చేస్తూ బిజెపిలో చేరుతున్నారు. తాజాగా శుక్రవారం జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. ఈరోజుల ఢిల్లీలో బిజెపి అగ్రనేత తరుణ్ చుగ్ సమక్షంలో పాటిల్ కమలం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తరుణ్ చుగ్.. ఆయనకు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం తరుణ్ చుగ్ మాట్లాడుతూ.. తెలంగాణను బిఆర్ఎస్ చర నుంచి విడిపించామన్నారు. ఇక బిఆర్ఎస్ లో ఎవరూ మిగలరని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతోనే బిఆర్ఎస్ పని అయిపోయిందని... ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ మద్యే పోటీ ఉంటుందన్నారు.

## రేవంత్‌కు పిఎంఒ

# ఆహ్వానం



హైదరాబాద్ : ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 4,5 తేదీలలో రాష్ట్రంలో పర్యటిస్తున్న సందర్భంగా విమానాశ్రయంలో స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు ప్రధాని రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేశారు. కాగా, 4,5 తేదీలలో ఆదిలాబాద్, సంగారెడ్డిలో మోడీ పర్యటించనున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్...

## నిమిషం నిబంధనపై కీలక నిర్ణయం తీసుకున్న బోర్డు

హైదరాబాద్: ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్. వార్షిక పరీక్షలకు హాజరయ్యే వారికి ఉన్న నిమిషం నిబంధనను ఇంటర్ బోర్డు సడలించింది. ఆలస్యంగా వచ్చే వారిని కూడా పరీక్షకు అనుమతించాలని కీలక నిర్ణయం తీసుకుంది. అయితే నిర్దిష్ట కారణాలతో పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకునే వారిని 5 నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో అనుమతించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఇంటర్ బోర్డు సూచించింది. తాజా నిర్ణయంతో ఉదయం 9 గంటలు అంటే.. 9 : 05 గంటల వరకు విద్యార్థులను పరీక్షకు అనుమతిస్తారు. అయితే, ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 : 45 గంటల లోపే పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని ఇంటర్ బోర్డు సూచించింది. నిమిషం నిబంధన కారణంగా



ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. పరీక్షాకేంద్రానికి సమయానికి చేరుకోలేకపోవడంతో విద్యార్థి శివకుమార్‌ను పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. దీంతో మన స్తాపం చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సంచలనంగా మారడంతో తాజాగా ఐదు నిమిషాల వెసులుబాటు కల్పిస్తూ ఇంటర్‌బోర్డు శుక్రవారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.

గరుడ వార్త

శనివారం, మార్చి 02, 2024

## సంపాదకీయం

# కశ్మీర్‌లో బిజెపి ఓట్ల రాజకీయం....!

పాక్ ఆక్రమిత కశ్మీరుకు 24 స్థానాలు పక్కన పెట్టడం బిజెపి ఘనతేమీ కాదు. కశ్మీరు మన దేశంలో విలీనమైనప్పటి నుంచీ వున్నాయి. 1988 వరకు వాటితో సహా అసెంబ్లీలో వంద సీట్లు వున్నాయి. తరువాత వాటిని 111కు పెంచారు. వాటిలో 24 స్థానాలు మినహా మిగతా వాటికే ఎన్నికలు జరుగుతాయి. ఆ ప్రాంతం మన ఆధీనంలో లేదు గనుక అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటు నుంచి రోజు వారీ కార్యకలాపాల వరకు వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఎన్నికైన స్థానాలలో మెజారిటీనే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇప్పుడూ అదే కొనసాగుతుంది. ఇంతకు ముందు లడఖ్‌లోని నాలుగు స్థానాలతో సహా 87కు ఎన్నికలు జరిగేవి. 2019 కశ్మీరు రాష్ట్రాన్ని రద్దు చేసి జమ్మూకశ్మీరు, లడఖ్‌లుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చారు. 2020లో నియోజక వర్గాల పునర్విభజన తరువాత జమ్మూకశ్మీరులో అసెంబ్లీ స్థానాలను 114కు పెంచారు. పాక్ ఆక్రమిత కశ్మీరుకు కేటాయించిన 24 పోను 90లో ఇప్పుడు కశ్మీరు డివిజన్‌లో 47, జమ్మూలో 43 స్థానాలు ఉన్నాయి. గతంలో ఇద్దరు నామినేటెడ్ సభ్యులు ఉండేవారు, ఇప్పుడు ఐదుగురికి పెంచారు. వారిలో ఇద్దరు మహిళలు, ఒక మహిళతో సహా ఇద్దరు వలస వెళ్లిన కశ్మీరీ పండిట్ల నుంచి, ఒకరు పాక్ ఆక్రమిత కశ్మీరు నుంచి వలస వచ్చిన వారి నుంచి గవర్నర్ నామినేట్ చేస్తారు. వలస వెళ్లిన కశ్మీరీ పండిట్ల కుటుంబాల గురించి ఎన్నో అతిశయోక్తులను ప్రచారంలో పెట్టిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో అమిత్ షా చెప్పిన దాని ప్రకారం 46,631 కుటుంబాలు రాష్ట్రం వదలి వెళ్లారు. వారికి సీట్లు కేటాయింపు ప్రతిపాదన దశలోనే వివాదం తలెత్తింది, ఇప్పుడూ ఉంటుంది. పాకిస్థాన్ ఆక్రమణలో వున్న గిల్గిట్ బాల్టిస్థాన్‌తో సహా కశ్మీరు ప్రాంతం మొత్తం, కశ్మీరులోని లడఖ్‌లో భాగంగా ప్రస్తుతం చైనా ఏలుబడిలో వున్న ఆక్సాయ్‌చిన్ ప్రాంతం కూడా మనదే అన్నది స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశం ప్రకటిస్తున్నది. అయితే కశ్మీరు రాష్ట్ర అసెంబ్లీలో పాక్ ఆక్రమిత ప్రాంతానికి 24 సీట్లు కేటాయించడం తప్ప చైనా ఆధీనంలోని ప్రాంతానికి గతంలో కూడా ఎలాంటి సీట్లు కేటాయించలేదు. ఇప్పుడు లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతం, ప్రస్తుతం దానికి అసెంబ్లీ ఏర్పాటు లేదు. గిల్గిట్ కూడా కశ్మీరులో భాగమే అయినప్పటికీ అది మినహా మిగిలిన ఆక్రమిత ప్రాంతం పట్ల పాకిస్థాన్ వేర్వేరు వైఖరులను తీసుకున్నది. గిల్గిట్ ప్రాంత వాసులు తమతో విలీనం కావాలని కోరుకున్నందున అది తమ ప్రాంతమే అని ప్రకటించుకుంది. తమ ఆక్రమణలోని మిగతా ప్రాంతాన్ని 'విముక్త (ఆజాద్) కశ్మీరు' అని ప్రకటించి ప్రత్యేక పాలిత ప్రాంతంగా వుంచింది. అది తనదని చెప్పడం లేదు. ఎప్పటికైనా మొత్తం కశ్మీరు స్వతంత్ర దేశంగా ఏర్పాటు కానుందని చెబుతున్నది. అందుకే పాక్ పార్లమెంటులో దానికి ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదు. ఆ ప్రాంతానికి విడిగా ఎన్నికలు జరుపుతూ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నది. చైనాతో కుదిరిన ఒప్పందం మేరకు 1963లో గిల్గిట్‌లోని షాక్స్‌గమ్ ప్రాంతాన్ని చైనాకు అప్పగించింది. దాని గుండా చైనా కారకోరం రహదారి నిర్మించడంతో ఆ ప్రాంతానికి వున్న ప్రాధాన్యత వెల్లడైంది. అనేక తర్జనభర్జనల తరువాత పాకిస్తాన్ గిల్గిట్ బాల్టిస్థాన్ ప్రాంతాన్ని 2020లో పాక్ ఐదవ రాష్ట్రంగా ప్రకటించుకుంది. ఆక్రమిత కశ్మీరులోని పౌరులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించగా గిల్గిట్‌వాసులు విలీనాన్ని కోరుకున్నట్లు పాక్ చెబుతున్నది. తాజా పరిణామాల వెనుక బిజెపి రాజకీయం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో ఒబిసిగా ప్రకటించిన పహాడియా సామాజిక తరగతిని 2020లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జిడి శర్మ కమిషన్ ద్వారా వారిని గిరిజనులుగా సిఫార్సు చేయించారు. తాజాగా చేసిన సవరణల్లో అసెంబ్లీలో 9 స్థానాలను షెడ్యూల్డ్ తరగతులకు కేటాయించారు. వీరికి 4% ఉద్యోగ రిజర్వేషన్లు ఇచ్చారు. అంతకు ముందు కశ్మీరులో 'బలహీన, ఆర్థిక, సామాజిక న్యాయానికి దూరంగా వున్న కులాలు' గా పేర్కొన్న వారిని ఒబిసిగా మార్చారు. ఇవన్నీ ఓటు బాంకు రాజకీయాలలో భాగం అన్నది స్పష్టం. దేశంలోని అనేక ప్రాంతాల్లో వున్న అనేక కులాలు తమను గిరిజనులు, దళితులు, ఒబిసిలుగా పరిగణించాలని, రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు. దళితులు వర్గీకరణ కోరుతున్నారు. బిజెపికి చిత్తశుద్ధి వుంటే దేశమంతటా వున్న ఈ సమస్యను పక్కన పెట్టి కేవలం కశ్మీరులోనే ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్నది ప్రశ్న. పహాడియాల జీవన విధానం గిరిజనుల మాదిరే ఉంటుందన్నది వాస్తవమే. అలాంటి వారు అనేక మంది వున్నారు. కశ్మీరు పట్ల జవహర్‌లాల్ నెహ్రూ తీవ్ర తప్పిదాలకు పాల్పడ్డారంటూ గతం నుంచి చేస్తున్న దాడిని హోం మంత్రి అమిత్ లోక్‌సభలో కొనసాగించారు. ఆక్రమిత కశ్మీరును విముక్తి చేసేందుకు పురోగమిస్తున్న సైన్యాన్ని ముందుకు పోనివ్వలేదని, వివాదాన్ని ఐరాసకు నివేదించారని చరిత్రను వక్రీకరించేందుకు పూనుకున్నారు.

# పేద ప్రజల అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్దార్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పనితీరు ప్రారంభం కావాలని స్పష్టమైన గడువు విధించారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీ.ఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజి గిరి కలెక్టర్ గౌతం, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,ఆర్ డి ఓ,హరిప్రియ, డి ఈ ఓ విజయలక్ష్మి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి, కూకట్పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని గుర్తించండి: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** మల్కాజ్గిరి, కూకట్ పల్లిలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణానికి స్థలము గుర్తించి త్వరలోనే నిర్మాణము జరిగేందుకుగాను తగిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేటులోని విసి సమావేశల మందిరంలో డిస్ట్రిక్ట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ అండ్ రివ్యూ కమిటీ, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ లతో కలిసి డిగ్రీ కళాశాలలలో మౌలిక వసతులు, నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి, కూకట్పల్లి మండలాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి త్వరలోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్కాజ్గిరి లో ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సరిపడా స్థలం, వాడుకునేందుకు నీటి వసతి లేదని ప్రిన్సిపాల్ తెలుపగా, కళాశాల నిర్మాణానికి స్థలం గుర్తిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఈ విద్యాసంవత్సరం లో జరిగిన ప్రవేశాల గురించి ప్రిన్సిపల్స్ ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని డిగ్రీ కోర్సు లలో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ అలివేలు మంగమ్మ, శైలాజా, సునీత, సుమలత, కళాశాలల కో ఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆకుల రాకేష్ కి డాక్టరేట్ ప్రధానం



**శామీర్ పేట (గరుడ వార్త):** ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్సెస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పరిశోధక విద్యార్థి అయిన ఆకుల రాకేష్ ఫణీంద్ర తాను పరిశోధన చేసిన అంశమైన డివైసింగ్ ఆన్ అప్రోచ్ ఫర్ ఈటిఎల్ ఆపరేషన్ యూజింగ్ ఫంక్షన్ పాయింట్ అనాలసిస్ పరిశోధనను డాక్టర్ విబి నరసింహ యొక్క పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధనను పూర్తి చేసినందుకుగాను గాను గురువారం ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ సందర్భముగా రాకేష్ తన యొక్క పరిశోధక గురువు డాక్టర్ వి బి నరసింహకు, తన యొక్క తల్లిదండ్రులైన ఆకుల సత్యనారాయణ, మల్లేశ్వరి, తన కుటుంబ సభ్యులందరికీ, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు.

## ధరణి భూ సమస్యలను బాధ్యతగా వీలైనంత త్వరగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యలను స్పెషల్ డ్రైవ్ లో బాధ్యతగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. శామీర్పేట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ ధరణి సమస్యల స్పెషల్ డ్రైవ్ ను ఆయన ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల ఒకటి నుంచి 10వ తేదీ వరకు మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు కచ్చితంగా విధులను నిర్వహిస్తూ పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికై ధరణి ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తులను ఇక ఏమాత్రం పెండింగ్లో పెట్టకుండా పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించాడు. అనంతరం తాసిల్దార్ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ శామీర్ పేట మండలంలో పెండింగ్ లో ఉన్న1756 ధరణి భూ సమస్యల దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మూడు టీంలను స్పెషల్ డ్రైవ్ కింద ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కారం పై చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పెండింగ్లో ఉన్న భూ సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకే గృహజ్యోతి పథకం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం తూముకుంట మున్సిపల్ దేవరయంజాల్ లో ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత విద్యుత్ పథకం లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు జీరో బిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో రెండు పథకాలను ప్రారంభించిందని తెలిపారు. ఇందులోని ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకం అర్హులైన పేదలందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతారని చెప్పారు.

అర్హులైన ప్రజలందరూ ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకాన్ని సద్వినియం చేసుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ గౌడ్, రామాలయం మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు జగదీష్ గౌడ్, నర్సింగ్, నాగేష్ గౌడ్, నవీన్, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాస్య నందిత కేసులో కీలక మలుపు.. టిప్పర్‌ను సీజ్ చేసిన పోలీసులు



హైదరాబాద్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో టిప్పర్‌ను ఢీకొట్టడంతోనే లాస్య నందిత మృతిచెందారని గుర్తించారు. కారును ఢీకొన్న టిప్పర్‌ను పటాన్‌చెరు పోలీసులు గుర్తించారు. టిప్పర్‌ను సీజ్‌చేసిన పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. గతనెల 23న పటాన్‌చెరు పరిధిలోని ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలోని ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మరణించారు. ఆమె ప్రయాణిస్తున్న కారు.. గుర్తుతెలియని వాహనాన్ని వెనుక నుంచి ఢీకొని అదుపు తప్పి రెయిలింగ్‌ను బలంగా ఢీకొంది. దీంతో వాహనం ముందువైపు ఎడమ భాగం నుజ్జునుజ్జయింది. కారు నడుపుతున్న ఆమె పీఏ ఆకాశ్ (26) తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న నందిత ఘటనా స్థలంలోనే మృతిచెందిన విషయం తెలిసిందే.

# 16 రాష్ట్రాలకు బిజెపి అభ్యర్థుల ఖరారు




న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు సమావేశమైన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ(సిఇసి) దాదాపు 16 రాష్ట్రాల కోసం పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. తొలి జాబితాలోనే చాలా మంది పార్టీ ప్రముఖులకు చోటు దక్కనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సభ్యులుగా గల సిఇసి గురువారం పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఐదు గంటలకు పైగా చర్చలు జరిపింది. ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గోవా, ఉత్తరాఖండ్, తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాల నుంచి బరిలో నిలిపే అభ్యర్థులను ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. సమావేశానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నివాసంలో అమిత్ షా, నడ్డా కలుసుకుని చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుతం వారణాసి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి, రాజ్‌నాథ్ సింగ్ ఉత్తర్ ప్రదేశ్‌లోని లక్నో నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రానున్న ఎన్నికలలో కూడా ఈ ముగ్గురు అవే స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. వీరితోపాటు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న మరికొందరు కేంద్ర మంత్రులు కూడా లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉంది. వీరికి కూడా తొలి జాబితాలోనే చోటు దక్కే అవకాశం ఉంది. తొలి జాబితాలో 110 మందికి పైగా అభ్యర్థుల పేర్లు ఉండనున్నట్లు వర్గాలు తెలిపాయి. అయితే పార్టీ అనుసరిస్తున్న సాంప్రదాయం ప్రకారం పనితీరు మెరుగ్గా లేని లేదా రాజకీయ పరిస్థితుల మేరకు చాలా మంది ప్రస్తుత ఎంపీలకు ఈ ఎన్నికల నుంచి తప్పించే అవకాశం ఉందని వారు చెప్పారు. బిజెపికి ప్రధాన మిత్రపక్షాలు ఉన్న బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు లేదా పొత్తులు ఇంకా కుదరని ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటివరకు చర్చకు రాలేదని తెలుస్తోంది. ఉత్తర్ ప్రదేశ్‌లో ఆరు సీట్లను మిత్రపక్షాలకు వదిలిపెట్టాలని బిజెపి భావిస్తోంది. జయంత్ సింగ్ సారథ్యంలోని ఆర్‌ఎల్‌డి ఇంకా బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎలో చేరనప్పటికీ ఆయన ఇందుకు తగ్గ సూచనలు పంపించారు. అనేక స్థానాలకు అభ్యర్థులను సిఇసి ఖరారు చేసినప్పటికీ వాటిలో చాలా పేర్లు తొలి జాబితాలో ఉండకపోవచ్చని వర్గాలు వెల్లడించాయి. కేంద్ర మంత్రులు రాజీవ్ చంద్రశేఖర్, భూపేందర్ యాదవ్, మాన్సుఖ్ మాండవీయ, ధర్మేంద్ర ప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, పరుషోత్తం రూపాలా బరిలో అభ్యర్థులుగా నిలవనున్నారు. కేరళలోని తిరువనంతపురం నుంచి వరుసగా మూడుసార్లు ఎన్నికైన కాంగ్రెస్ ఎంపి శశి థరూర్‌పైన రాజీవ్ చంద్రశేఖర్‌ను నిలిపే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. తెలంగాణకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలలో ముగ్గురి పేర్లు ఖరారైనట్లు వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్ ప్రస్తుతం తాము ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్ నుంచే పోటీ చేయనున్నట్లు వారు చెప్పారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించడానికి ముందే లోక్‌సభ అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని బిజెపి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికలలో ఓటమిపాలైన స్థానాలనే లక్ష్యంగా చేసుకున్న బిజెపి తొలి జాబితాలోనే వాటిలో కొన్నిటికి అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. బిజెపి ప్రకటించే అభ్యర్థుల జాబితాలలో చోటు కోల్పోయే ప్రముఖులు ఎవరు..కొత్తవారికి ఎంత మందికి స్థానం లభిస్తుంది..పార్టీ చేయబోయే ప్రయోగాలు ఏమిటి..వంటి అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఏప్రిల్ మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలు

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ మొదటి వారంలో జరుగనున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా వారసిగూడాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో అవీనితిరహిత, శాంతి భద్రతలు బడుగు బలహీనులకు సంక్షేమ పాలనకు అందించే విధంగా తొమ్మిదిన్నర ఏళ్ళుగా మోడీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందన్నారు. ఈ దేశం కోసం, పిల్లల భవిష్యత్, పేదల ప్రజల సంక్షేమం కోసం ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయడానికే విజయ సంకల్ప యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. గత నెల 20వ తేదీ నుండి ఈ యాత్రలు కొనసాగుతున్నాయని, అంబర్ పేటలో చౌరస్తాలో జరిగే సభతో మన యాత్ర పూర్తి అవుతుందని, కరోనా వంటి కిష్ట సమయంలో దేశాన్ని మోడీ ఎలా కాపాడారో అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. గత పాలకుల హయాంలో హైదరాబాద్‌తో పాటు దేశంలోని ముంబై వంటి నగరాలలో పాకిస్థాన్ ఐఎస్ఎస్ ఉగ్రవాదుల దాడులను చూశామన్నారు. మోడీ పాలన ప్రారంభమైన తరువాత దేశం ప్రశాంతంగా మారిందని, భారత్‌ను ప్రపంచదేశాలు పొగిడే విధంగా చేశారన్నారు. దేశంలో బెస్ట్ లీడర్‌గా వెలుగొందుతున్నారని, అన్ని సర్వేలలో మోడీ టాప్ లో నిలుస్తున్నారని, 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారన్నారు. అందరికి కడుపు నింపడానికి ఉచితంగా బియ్యం ఇస్తున్నారని, మరో 5 ఏళ్ళ పాటు ఉచిత బియ్యాన్ని పంపణీ చేయనున్నట్లు తెలిపారు. అయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా అందిస్తున్నట్లు దేశంలో ప్రతి మహిళకు వంట గ్యాస్ అందించిన చరిత్ర బిజెపి ప్రభుత్వాదేనన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, బొగ్గు, 2జీ కుంభకోణాలతో రూ.12 లక్షల కోట్లను కాంగ్రెస్ పార్టీ దోచుకుందని, దీంతో ప్రజలు అవీనితిరహిత పాలకుడు కావాలి అని మోడీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవీనితి కూడా జరగలేదని, ఎవరూ కూడా మోడీని అవినీతిపరుడు అని వేలు పెట్టి చూపలేరని, దేశ ప్రజల భవిష్యత్, పిల్లల భవిష్యత్, పేదల సంక్షేమం కోసం కంకణం కట్టుకొని నీతి నిజాయితీతో పని చేసే నాయకుడు నరేంద్ర మోడీ. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి బిజెపి రావాలని దేశ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# నారిమన్ స్మృతి న్యాయనిష్ఠకు స్ఫూర్తి...



పాతికేళ్ల నాటి మాట. 1999లో ఒక రోజు అప్పటి కేంద్ర హోంమంత్రి లాల్‌కృష్ణ ఆడ్వాణీ నుంచి సీనియర్ న్యాయవాది ఫాలి నారిమన్‌కు ఫోన్ వచ్చింది. 'రాజ్యసభకు మిమ్మల్ని నామినేట్ చేయాలనుకుంటున్నాము' అని ఆడ్వాణీ ఆయనకు చెప్పారు. 'నాకు ఇష్టం లేదు..' నారిమన్ అని జవాబిచ్చారు. 'నేను, వాజపేయి కలిసి నిర్ణయించాం. మీరు అంగీకరించాల్సిందే.. నేను ఇప్పుడే రాష్ట్రపతి వద్దకు వెళుతున్నాను' అని ఆడ్వాణీ చెప్పారు. అనేక ఒత్తిళ్ల మధ్య నారిమన్ అందుకు అంగీకరించారు. అంతకు ముందు ఆయనను అటార్నీ జనరల్‌గా నియమించాలని దేవెగౌడ, వాజపేయి అనుకున్నప్పటికీ నారిమన్ అందుకు నిరాకరించారు. తనకు ఒక పార్టీ మనిషిగా గుర్తింపు రాకూడదని ఆయన భావించడమే ఇందుకు కారణం. నారిమన్‌ను రాజ్యసభ సభ్యుడుగా బీజేపీ ప్రభుత్వం నామినేట్ చేసినప్పటికీ ఆయన వాజపేయి ప్రభుత్వ విధానాలను విమర్శించకుండా ఉండలేదు. గుజరాత్ అల్లర్ల హింసాకాండను, ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే రాజకీయాలను ఆయన తీవ్రంగా నిరసించారు. ప్రతిపక్ష నేత సోనియా గాంధీతో పాటు గుజరాత్‌కు వెళ్లి ప్రజల మధ్య శాంతి నెలకొనేలా చేయాలని మరో నామినేటెడ్ సభ్యుడు నానాజీ దేశ్‌ముఖ్ చేసిన సూచనను అమలు చేయాలని కోరారు. 1947లో కోల్‌కతా, నౌఖాలిలో అల్లర్లు జరిగినప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు మహాత్మాగాంధీ ముస్లింలీగ్ నాయకుడు సుహ్రావర్దీతో కలిసి అక్కడికి వెళ్ళిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గుజరాత్ అల్లర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ నియమిస్తే దర్యాప్తు సరిగా జరుగుతుందని, ఈ కమిషన్‌కు విస్తృతాధికారాలు ఉంటాయని అడ్వాణీకి సభాముఖంగా నారిమన్ చెప్పారు. మోదీని కాపాడాలనే ఉద్దేశంతో ఉన్న ఆడ్వాణీ, నారిమన్ సూచనను పాటించలేదన్నది వేరే విషయం. 'అధికార దురహంకారంతో ఉన్న వారు తాము చేసేవన్నీ సరైనవని భావిస్తారు. కాని అది వాస్తవం కాదు' అని నారిమన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తమను బీజేపీ ప్రభుత్వమే నామినేట్ చేసిందని తెలిసినప్పటికీ నానాజీ దేశ్‌ముఖ్, నారిమన్ లాంటి ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తులు ఎక్కడ ఉన్నా వాస్తవాలు చెప్పేందుకు వెనుకాడలేదు. అయినా వాజపేయి, ఆడ్వాణీ లాంటి నేతలు వారి పట్ల వ్యతిరేకత వ్యక్తం చేయలేదు. అది నాటి కాలం. ఈ నెల 21న తన 93వ ఏట మరణించిన ఫాలీ నారిమన్ (1929%--%2024) సుదీర్ఘకాలం న్యాయవాద వృత్తిలో ఉన్నప్పటికీ ప్రజల హక్కుల గురించి పెద్దగా పోరాడిన వ్యక్తి కాకపోవచ్చు. భోపాల్ విషవాయు ఘటనకు కారణమైన యూనియన్ కార్బైడ్ తరఫున వాదించి ఉండవచ్చు. రాజకీయ పార్టీలు, పారిశ్రామికవేత్తలు అప్పగించిన పలు కేసులకు ప్రాతినిధ్యం వహించి ఉండవచ్చు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ న్యాయకళాశాలలో చదువుకుని న్యాయవాద వృత్తి చేపట్టిన తొలితరం న్యాయవాదుల్లో నారిమన్ ఒకరు. వలసవాదం నుంచి భారతదేశాన్ని విముక్తం చేసి మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని చట్టాలకు, ప్రభుత్వ విధానాలకు అన్వయించేందుకు కృషి చేసిన న్యాయవాదుల్లో నారిమన్ ప్రముఖుడని ప్రముఖ న్యాయవాది ఇందిరా జై సింగ్ వ్యాఖ్యానించారు. తాను ప్రజల తరఫునా, ఆయన పరిశ్రమ తరఫునా వాదించినప్పటికీ తన క్లయింట్లు ఏది కోరుకుంటున్నారో అందుకు అనుగుణంగా నిర్దిష్టంగా, న్యాయసూత్రాలకు అనుగుణంగా వాదించి ఫలితాలను సాధించగల వృత్తి నైపుణ్యం ఆయనకు ఉండేదని ఆమె ప్రశంసించారు. న్యాయమూర్తిగా పనిచేసే అవకాశాలు కూడా కాదనుకుని జీవితాంతం న్యాయవాదిగానే ప్రాక్టీసు చేయడం ద్వారా ఆ వృత్తికి విలువ తీసుకువచ్చి తన తర్వాతి తరాల న్యాయవాదులను ప్రభావితం చేసిన వారిలో నారిమన్ ప్రథమ శ్రేణిలో ఉంటారనడంలో సందేహం లేదు. ఫ్రీ మార్కెట్‌ను నారిమన్ విశ్వసించినప్పటికీ కొన్ని విలువలకు కట్టుబడి ఉన్నారని ఆయన జీవితంలో అనేక ఉదంతాలు నిరూపిస్తాయి. ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ ఆయన తనకు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఇచ్చిన అదనపు సొలిసిటర్ జనరల్ పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం కేటాయించిన బంగళాను ఖాళీ చేయాల్సి రావడంతో ఆయనకు అద్దె ఇల్లు ఇచ్చేందుకు ఢిల్లీలో పలువురు నిరాకరించారు. 'ఈ దేశంలో రాజ్యాంగ నిర్వాహకులపైనే ఆధారపడలేం' అని ఆయన ఎమర్జెన్సీ గురించి రాశారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, చివరకు భారత రాష్ట్రపతి మొదలైన రాజ్యాంగ నిర్వాహకులు కూడా రాజ్యాంగాన్ని పరిరక్షించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'బిఫోర్ ద మెమోరీ ఫేడ్స్' (జ్ఞాపకాలు చెరిగిపోకముందు) అన్న శీర్షికతో రాసిన తన ఆత్మకథలో నారిమన్ ఎమర్జెన్సీ సమయంలో తనకు ఎదురైన ఒక అనుభవాన్ని వివరించారు. అదనపు సొలిసిటర్ జనరల్‌గా రాజీనామా చేసిన తర్వాత విశాఖపట్టణంలో న్యాయవాదుల సదస్సుకు హాజరైనప్పుడు ఒక నిర్వాహకుడు ఆయన వద్దకు వచ్చి లా కాలేజీలో చదువుతున్న తన కుమారుడిని మీసా కింద అరెస్టు చేశారని ఆందోళనతో చెప్పారు. ఇందిరాగాంధీ 20 సూత్రాలకు మద్దతుగా మరుసటి రోజు ఊరేగింపు జరపాలని క్లాసులో లెక్చరర్ చెప్పడంతో ఆ విద్యార్థి లేచి నిలబడి క్లాసులు జరుగుతున్న సమయంలో ఊరేగింపులేమిటి? అని అడిగాడట. ఇది అతడికి, కొందరు తోటి విద్యార్థులకూ మధ్య వాదనకు దారితీసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో దేశ భద్రతకు ఆ విద్యార్థి ముప్పుగా పరిణమించాడని జిల్లా మెజిస్ట్రేట్ నిర్ధారించడంతో పోలీసులు అర్థరాత్రి వెళ్లి ఆ విద్యార్థిని అరెస్టు చేశారు. న్యాయవాదుల సదస్సుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణయ్యర్ కూడా హాజరు కావడం, కొంతమంది పెద్దలు కలుగ చేసుకోవడంతో అతడి నిర్బంధపు టుత్తర్వులు రద్దు అయ్యాయి. కాని అప్పటికే ఆ విద్యార్థిని పోలీసులు రాష్ట్రంలో ఏదో మారుమూల జైలుకు తరలించారు. ఎందరో ప్రయత్నించిన మీదట అరెస్టయిన మూడు వారాల తర్వాత ఆ విద్యార్థి విడుదలయ్యాడు! ఈ విషయాన్ని ఉటంకిస్తూ మీసా వంటి దుర్మార్గపు చట్టాలు అమలు చేసేటప్పుడు అధికారులు బాధ్యతారహితంగా, నిర్విచక్షణగా వ్యవహరిస్తారని, కోర్టులు కూడా అనేక సందర్భాల్లో జోక్యం చేసుకోబోవని నారిమన్ లాంటి ప్రముఖ న్యాయవాదే వ్యాఖ్యానించారు. ఇవాళ దేశంలో ఇదే పరిస్థితి కనపడుతోంది. ఎమర్జెన్సీలోనే కాదు, గుజరాత్‌లో క్రైస్తవ మతస్థులపై దాడులు జరిగినప్పుడు నారిమన్ గుజరాత్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించకుండా ఒక కేసు నుంచి తప్పుకున్నారు. పలు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలు నారిమన్ సలహాపై ఆధారపడేవారు. ఆలమట్టి కేసులో కర్ణాటక తరఫున నారిమన్, ఏపీ తరఫున గంగూలీ వాదించడం చూసినప్పుడు కళ్ల ముందు నదులు ప్రవహిస్తున్నట్లుండేది. నారిమన్ మూలంగా నీటిపారుదల రంగంలో కర్ణాటక అనేక ప్రయోజనాలు పొందింది. భోపాల్ గ్యాస్ లీక్ కేసులో యూనియన్ కార్బైడ్‌కు ప్రాతినిధ్యం వహించినందుకు ఆయన పలు సందర్భాల్లో విచారం వ్యక్తం చేశారు. 'ఫాలీ టూ వాజ్ ఫాలిబుల్' (ఫాలీ నారిమన్ కూడా తప్పులు చేస్తాడు). 'ఇది నేను జీవితంలో చేసిన అతి పెద్ద తప్పు' అని ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్నారు. 'ఎంత మంది న్యాయవాదులు తాము వృత్తి జీవితంలో చేసిన తప్పులు అంగీకరిస్తారు?' అని ఇందిరా జై సింగ్ ప్రశ్నించారు. నారిమన్ మరణించిన వేళ ఆయన సుదీర్ఘకాలం వాదించిన సుప్రీంకోర్టు నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందా అన్న ప్రశ్నను వేసుకోవడం అవసరం. తమిళనాడులో ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు మనీలాండరింగ్ చట్టం క్రింద సమన్లు జారీ చేసే అధికారం ఈడీకి ఉంటుందని సుప్రీంకోర్టు మంగళవారం తీర్పుచెప్పింది. దీనితో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల మెడలు కేంద్రం చేతుల్లోకి చిక్కుకోకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో వేల కోట్ల మేరకు అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు నివేదికలు అందినప్పటికీ అలాంటివేవీ జరగలేదని జిల్లాకలెక్టర్లందరూ ఒకే వివరణ ఇచ్చారని సుప్రీంకోర్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నివేదించింది.

# జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ

అంతరించిపోతున్న జంతువులు, మొక్కలపైన అవగాహన పెంచడానికి, వాటిని రక్షించడానికి ఐక్యరాజ్యసమితి మార్చి 3వ తేదీని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా ప్రకటించింది. దీంతో వన్యప్రాణుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 3న జరుపుకుంటున్నాం. పీల్చేగాలి, తినే ఆహారం, మరెన్నో ఇతర ప్రయోజనాల కోసం మనం మొక్కలు, జంతువులపై ఆధారపడి ఉన్నాం. మనకు అవసరమైన పదార్థాలన్నీ ప్రకృతి నుంచి పొందుతున్నప్పటికిని దాని వల్ల సహజ వనరులను, జీవవైవిధ్యాన్ని నష్టపరుస్తున్నామని గుర్తించలేకపోతున్నాము. రాబోయే దశాబ్దాల్లో అన్ని జీవ జాతులలో నాలుగింట ఒక వంతు అంతరించిపోయే ప్రమాదం ఉన్నదని, ఇలా జీవజాతులు అంతరించిపోతే ప్రకృతిలోని జీవుల మధ్య సమతుల్యత లోపించి మిగతా జీవజాతులు కూడా అంతరించే ప్రమాదం ఉన్నదని, ఈ ప్రభావం మానవ జాతిని కూడా ప్రమాదంలో పడేస్తుందనే నిజాన్ని మానవులు గుర్తించకపోవడం దురదృష్టకరం. జనాభా పెరిగిపోవడం, అడవులు తగ్గిపోవడంతో కాలుష్యంపెరిగి వాతావరణంలో మార్పులు జరిగి జీవజాతులు రోజురోజుకు తగ్గిపోతున్నాయి.

కాబట్టి వన్యప్రాణుల సంరక్షణ చట్టాలతో వాటిని రక్షించుకోవాలని మన దేశంలో వన్యప్రాణి సంరక్షణ కోసం 1972లో చట్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం పక్షులను, జంతువులను, చెట్లను సంరక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత. జీవవైవిధ్యంతోనే మానవ మనుగడని, లేదంటే మానవ జాతికి ప్రమాదమని, అందుకే వన్యప్రాణులవల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించాలి. మనుషుల స్వార్థానికి అరణ్యాలను నరకడం వల్ల, అడవుల్లో నివసించే లెక్కలేనన్ని వన్యప్రాణుల మనుగడ ప్రమాదంలో పడింది. మనుషుల స్వార్థం ఫలితంగానే దాదాపు పది లక్షలకు పైగా జాతులకు చెందిన వన్యప్రాణులు అంతరించిపోయే పరిస్థితుల్లో ఉన్నాయని ఐక్యరాజ్య సమితి సహా పలు అంతర్జాతీయ సంస్థలు హెచ్చరికలు చేస్తున్నాయి. వన్యప్రాణులు ఒక్కొక్కటే అంతరించిపోతూపోతే, చివరకు మనిషి మనుగడకే ముప్పు తప్పదని కూడా చెబుతున్నాయి. భారత దేశంలో దాదాపు 551 వన్యప్రాణుల అభయారణ్యాలు, 18 జీవవైవిధ్య అభయారణ్యాలు, 104 నేషనల్ పార్కులు ఉన్నాయి.

వన్యప్రాణులను, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వం వీటిని



ఏర్పాటు చేసింది. దేశంలోని 5.1 శాతం భూభాగాన్ని 1.65 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని మన ప్రభుత్వం వన్యప్రాణుల రక్షణ కోసం ఉపయోగిస్తోంది. ప్రపంచంలోని దాదాపు 60 శాతానికి పైగా జీవవైవిధ్యానికి ఆశ్రయం కల్పిస్తున్న పదిహేడు దేశాలలో భారత్ ఒకటి. రకరకాల చర్యలతో ప్రకృతి సమతుల్యత గతి తప్పి వన్యప్రాణుల మనుగడకు ప్రమాదం కలుగుతోంది. మన దేశంలో దాదాపు 132 జీవజాతులు అంతరించిపోయే పరిస్థితులకు చేరువగా ఉన్నాయని నివేదికలో హెచ్చరించింది. మన జాతీయ జంతువైన పులి మొదలుకొని చిన్న జంతువులు వరకు, రాబందులు మొదలుకొని పిచ్చుకల వరకు గల పక్షుల సంఖ్య గడచిన శతాబ్దకాలంలో గణనీయంగా తగ్గిపోయింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 87 లక్షల జీవజాతులు మనుగడ సాగిస్తున్నాయని, వీటిలో పది లక్షల జీవజాతుల మనుగడ ముప్పులో ఉందని ఒక సర్వేలో తేలింది. 2030 నాటికి భూమీమ్మద మనుగడ సాగిస్తున్న వాటిలో ప్రమాదం అంచుల్లో ఉన్న 30 శాతం జీవ జాతులను కాపాడుకోవాలని, 2050 నాటికి అంతరించిపోయే స్థితిలో ఉన్నవాటిలో 50 శాతం జీవజాతులను రక్షించుకోవాలని ధృఢసంకల్పం అయితే ఉంది. ప్రపంచ మానవాళి ఉనికికే ప్రధాన కారణమైన వన్యప్రాణులను కాపాడుతూ, మానవ శ్రేయస్సుకు పునాదులు వేసుకుందాం. అరుదైన జీవులను అంతరించకుండా కాపాడుకోవడం, వాటి పెరుగుదలకు చేయూత ఇవ్వడం, వన్యప్రాణం పరిరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయడం, వన్యప్రాణుల ప్రాధాన్యతలను వివరించడం లాంటి చర్యలు చేపట్టడం వల్ల కొంతైనా ప్రయోజనం ఉండవచ్చు. ఇప్పటికైన మనిషి వన్యప్రాణుల పట్ల అవగాహన కలిగి వాటి జీవన విధానాన్ని కొనసాగించేలా ప్రవర్తించాలని కోరుకుందాం.

# మిచిగన్ ప్రైమరీలో బైడెన్, ట్రంప్‌లు విజయం



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లిరువురూ మంగళవారం మిచిగన్ ప్రైమరీలో వారి వారి పార్టీల తరపున విజయం సాధించారు. ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే దిశగా ఇరువురు ముందుకు సాగుతున్నారు. ప్రధాన ప్రత్యర్థి, ఇండియన్ అమెరికన్ నిక్కీ హేలీని ట్రంప్ అతి సునాయాసంగా ఓడించారు. తద్వారా రిపబ్లికన్ పార్టీ నామినేషన్‌ను పొందడానికి మరో అడుగు ముందుకేశారు.

కడపటి వార్తలందేసరికి, నిక్కీ హేలీకి 28.9శాతం ఓట్లు రాగా, ట్రంప్‌కు 66.4శాతం ఓట్లు లభించాయి. 40శాతం పైగా ఓట్లతో మిచిగన్ ప్రైమరీని ట్రంప్ కైవసం చేసుకుంటారని న్యూయార్క్ టైమ్స్ ముందుగానే అంచనా వేసింది. తనను గెలిపించిన మిచిగన్ ఓటర్లకు బైడెన్ కృతజ్ఞతలు తెలియచేశారు. మిచిగన్ ప్రైమరీలో ముఖ్యమైన అంశం ఏమంటే అక్కడ ముస్లిం జనాభా గణనీయంగా వున్నారు. ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాన్ని నివారించడంలో బైడెన్ సరిగా వ్యవహరించలేదని వారిలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో బైడెన్ దాదాపు 20శాతం ఓట్లు కోల్పోయారు.

## బైడెన్ స్థానంలో మిచెల్ ఒబామా....!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలకు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా జో బైడెన్ స్థానంలో అమెరికా మాజీ ప్రథమ మహిళ మిచెల్ ఒబామా ప్రధాన ఎంపిక అని వెల్లడైంది. పోల్ సర్వే రాస్ముస్సేన్ రిపోర్ట్స్ ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో పేర్కొంది. డెమొక్రాట్లలో సుమారు సగం మంది మిచెల్‌ను ఎంపిక చేశారు. ఇటీవల నిర్వహించిన పోల్‌లో సుమారు 48 శాతం మంది బైడెన్ స్థానంలో పార్టీ మరొక అభ్యర్థిని ఎంపిక చేయడానికి సమ్మతిస్తున్నట్లు తెలిపారు. 38 శాతం మంది నిరాకరించారు. అయితే, అభ్యర్థిని మార్చే అవకాశం ఉందని 33 శాతం మంది మాత్రమే అభిప్రాయపడ్డారు. బైడెన్ స్థానంలో మిచెల్ ఒబామాకు 20 శాంత ఓట్లు వచ్చాయి. ఇతర పోటీదారులుగా అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, మాజీ విదేశాంగ కార్యదర్శి హిల్లరీ క్లింటన్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ , మిచిగాన్ గ్రెట్చెన్ విట్మర్‌లను ప్రకటించారు. కమలాహారిస్‌కు సుమారు 15 శాతం ఓట్లు రాగా, 12 శాతం మంది మరోసారి హిల్లరీ క్లింటన్, డొనాల్డ్ ట్రంప్ మధ్య మళ్లీ పోటీకి మొగ్గు చూపారు. మిచెల్ ఒబామా అధ్యక్ష ఎన్నికలకు పోటీ చేయాలని అధిక శాతం మంది పిలుపునిచ్చినట్లు సర్వే తెలిపింది. రాబోయే ఎన్నికలు తనని తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఇటీవల మిచెల్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## రబ్రీ, ఆమె కుమార్తెలకు బెయిలు



**న్యూఢిల్లీ :** ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవికి, ఆమె కుమార్తెలు మిసా భారతి, హేమా యాదవ్‌లకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ఈ ముగ్గురూ దాఖలు చేసుకున్న బెయిల్ దరఖాస్తుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవడంతో వారికి ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గాగే బెయిల్ మంజూరు చేశారు. లక్ష రూపాయల బాండ్, అంతే మొత్తానికి షఫ్యూరిటీ బాండ్ మీద బెయిల్ మంజూరు చేశారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవిల పెద్ద కుమార్తె అయిన మిసా భారతి ప్రస్తుతం బీహార్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.

కేసు తీవ్రత దృష్ట్యా నిందితులకు బెయిలు మంజూరు చేసేముందు కఠిన షరతులు విధించాలని కోర్టును ఇడి బుధవారంనాడు కోరింది. దీనికి ముందు గత ఫిబ్రవరి 9న వీరి బెయిలు దరఖాస్తు విచారణకు వచ్చింది. రెగ్యులర్ బెయిల్ అప్లికేషన్‌పై అడ్వాన్స్ ఆర్గుమెంట్లకు సమయం కావాలని ఇడి కోరడంతో న్యాయమూర్తి ఈ ముగ్గురికీ తాత్కాలిక బెయిల్ మంజూరు చేశారు. రెగ్యులర్ బెయిల్ కోసం రబ్రీదేవి, ఆమె ఇద్దరు కుమార్తెలు బుధవారంనాడు కోర్టు ముందు హాజరయ్యారు.

## రష్యాకు అండగా ఉత్తర కొరియా అధినేత



ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు అండగా ఉత్తరకొరియా అధినేత కిమ్ నిలబడ్డారు. మాస్కో మందుగుండు సామగ్రి కొరతను తీరుస్తున్నారు. గతేడాది జులై మొదలుకొని ప్యాంగ్యాంగ్... దాదాపు 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని మాస్కోకు తరలించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని దక్షిణకొరియా చెబుతోంది.ఆ దేశ మంత్రి షిన్ ఒన్ సిక్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఈ కంటైనర్లలో 30 లక్షల 152 ఎంఎం శతఘ్ని గుండ్లను, 5,00,000 వరకు 122 ఎంఎం రౌండ్స్ గానీ తరలించి ఉండొచ్చని పేర్కొన్నారు. ముడిపదార్థాలు, విద్యుత్తు కొరత కారణంగా ఉత్తర కొరియాలో ఆయుధ కర్మాగారాలు సామర్థ్యంలో 30శాతం మేరకే పనిచేస్తున్నాయి. కానీ, రష్యాకు తరలించే గుండ్లను మాత్రం వేగంగా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఉ.కొరియా మరో ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలుస్తోందన్నారు.దీనికి రష్యా పూర్తిస్థాయిలో సహకరిస్తోందని ఆరోపించారు. వైమానిక, ఇతర పరికరాల సాంకేతికతను కిమ్ సర్కారు అడుగుతోందని చెప్పారు. మరోవైపు అమెరికా విదేశాంగశాఖ లెక్కలు మాత్రం ఇంతకంటే అధికంగా ఉన్నాయి. గత సెప్టెంబర్ మొదలుకొని ఉత్తరకొరియా నుంచి దాదాపు 10 వేల కంటైనర్లలో ఆయుధాలు రష్యాకు సరఫరా అయినట్లు అవి చెబుతున్నాయి. దీనికి ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాలను మాస్కో సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటితో ఆ దేశంలో ధరలను అదుపు చేసినట్లు సమాచారం. ఇటీవలే కిమ్-పుతిన్ స్నేహం మరోసారి ప్రపంచానికి తెలిసింది. వ్యక్తిగతంగా ఉ.కొరియా అధినేతకు వాహనాలంటే చాలా ఇష్టం. ఆయన వద్ద అత్యంత విలాసవంతమైన కార్లు చాలా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రష్యా పర్యటనకు వెళ్లినప్పుడు పుతిన్ కారు ఆరస్ సెనెట్ లిమోసిన్‌ను కిమ్ ఆసక్తిగా పరిశీలించారు. దీన్ని గమనించిన పుతిన్ ఆయన్ని కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అదే కారును ఆయనకు బహుమతిగా పంపారు. కిమ్ దగ్గర మెర్సిడెస్, రోల్స్ రాయిస్ వంటి పలు లగ్జరీ కార్లు ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి వీటిని ఉత్తర కొరియాకు ఎగుమతి చేయడంపై ఐరాస నిషేధం విధించింది.

## జపాన్‌లో జననాల సంక్షోభం



**టోక్యో :** గతేడాది జపాన్‌లో జననాల సంఖ్య బాగా పడిపోయింది. వరుసగా ఎనిమిదేళ్లుగా తగ్గుతూ వస్తున్న జననాలు ఈసారి రికార్డు స్థాయిలో పడిపోయాయి. రాబోయే ఆరేళ్లలో ఈ ధోరణిని మార్చకపోతే జపాన్ మనుగడే ప్రమాదంలో పడుతుందని ఉన్నతాధికారి ఒకరు అన్నారు.. 2023లో 7,58,631మంది శిశువులు జన్మించారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే గతేడాది 5.1శాతం మేరా జననాల సంఖ్య క్షీణించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## బలపడుతున్న 'ఇండియా'....!

**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమి బలహీనపడుతుందని, 'ఇండియా' వేదిక బలపడుతోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో నితీష్ కుమార్ పోయినా ఇండియా వేదిక బలోపేతం అవుతుందని, బిజెపి వ్యతిరేకంగా తమ పోరాటం ఉంటుందని అన్నారు. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే పోటీ చేస్తాయని, కేంద్రంలో బిజెపి రాకూడదన్నదే తమ వైఖరి అని అన్నారు. ప్రజా సమస్యలు మోడీకి పట్టడం లేదని, రైతులు ఆందోళనలో ఉంటే జంతువులను వేటాడినట్టు వారిని వేటాడుతున్నారని ఆయన విమర్శించారు. అన్నదాతలపై యుద్ధం సరికాదన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అసలు నిందితులను వదిలి కేజ్రీవాల్ టీంను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఏపి ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడని, రూ.45 వేల కోట్లు



దోచి, 11 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అయినా ఆయనపై చర్యలు లేవని అన్నారు. పిరికిపంద రాజకీయాలు చేసేవారు రాజకీయాల్లో ఉండటం సరికాదని అన్నారు. విభజన హామీలు అమలు చేయకపోయినా, బిజెపి కాళ్ళు పట్టుకోవడం దారుణమన్నారు.

## సైన్సుకు దేశంలో గడ్డుకాలం...!

భారత ప్రభుత్వం వారి డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి 1. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (ఐఎన్ఎస్ఎ) 2. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎఎస్ఐ) 3. ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం! అంతేకాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞుల్ని గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) అవార్డులు ప్రకటించదు. కాని, మొదటి రెండు దేశ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాలలో కొన్ని వందల సంఖ్యలో ప్రతి యేటా అవార్డులు ప్రకటిస్తోంది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్ లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందుత్వ ఎజెండాను అమలు పరచాలనుకుంటున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజ్ఞాన్ ప్రసార్' లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది. అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గనక, ఆయనపై వున్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలు మూసివేయడం, వాటికి ప్రతి యేటా ఇవ్వాల్సిన నిధులు అందివ్వక పోవడం చేస్తున్నారేమో ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ మ్యూజియం పేరు మార్చి పి.ఎం. మ్యూజియం అని ప్రకటించడం మనకు తెలుసు. ఎలాగైనా సరే ఎక్కడా నెహ్రూ పేరు వినపించకుండా చేయాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టుగా వుంది. ఇంతటితో ఆగకుండా ప్రతి యేటా శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దు చేసింది. 2022లో సుమారు 300 సైన్స్ అవార్డులను రద్దు చేసిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగు వేసి, 92 సైన్స్ అవార్డుల్ని రద్దు చేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు. యువ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, లెక్చరర్లు, జాతీయ అంతర్జాతీయ స్థాయి కలిగిన సైంటిస్ట్‌ల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. తమకు దక్కాల్సిన గుర్తింపుల్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పని చేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడటం, పెద్ద ఎత్తున తమ నిరసనలు తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు ఏ విషయంలో చీమ కుట్టింది గనుక? గతంలో పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డుల్ని (అవార్డ వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పి కొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గు వదలేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుంది? ఇక మిగిలింది ఒక్కటే ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవకూడదు అని చట్టం తీసుకు రావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటి? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగానే ఈ కింది చట్టాలు తేగలరు. 1. దేశంలో ప్రశ్న బతికి వుండకూడదు. 2. దేశంలో వైజ్ఞానిక స్పృహ వుండకూడదు. 3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరెత్తితే ఇకపై కఠిన శిక్షలు. 4. గత జ్ఞాపకాలు ఎవరికీ వుండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయకూడదు. 5. ప్రభుత్వం వారి 'మన్ కి బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ వుండాలి. 6. దేశంలో 'వేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం' అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరు మెదపకూడదు. గమ్మున కూర్చోవాలి. 7. మైనారిటీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి. 8. బేటీ బచావో బేటీ పడావో నినాదాన్ని ప్రతి ఊర్లో సందు గొందుల్లో గొంతెత్తి నినదించాలి. 9. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం చేశారని తెలిసినా నోరు విప్పకూడదు. 10. అమెరికా పర్యటనలో వైట్ హౌస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో భారత దేశంలో జరుగుతున్న హిందూత్వ అఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలన మీద విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధానమివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో వుందని' మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించకూడదు. 11. వాషింగ్టన్ డిసి ప్రధాన వీధుల్లో భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏదిపు మోహం వేసుకొని రాలేదా? 12. భారత దేశంలో ప్రస్తుత హోం మంత్రి ఒక జడ్జిని చంపించిన క్రిమినల్ అని వాషింగ్టన్ వీధుల్లో తమ అధ్యక్షుడు బైడెన్‌కు వినపడేంతగా మైకులు పగిలేట్లు వక్తలు ఉద్రేకంతో ఉపన్యసిస్తుంటే దేశం వెలిగిపోతోందని.. మనమిక్కడ మన్నుదిన్న పాముల్లా పడి వుండాలా? వద్దా? వుండాల్సిందే కదా? 13. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయన గారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో వున్న వారికి లేని సిగ్గు సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి? తప్పదు మరి భారత ప్రధాని పర్యటనపై స్పందిస్తూ ముగ్గురు ప్రతిభావంతులైన ప్రముఖ అమెరికా సెనెటర్లు చెప్పిన విషయాలు చూద్దాం. ఇందులో మొదటి ఇద్దరు మహిళలు.

# హెల్తీ డైటింగ్ ట్రెండ్స్.. నిజంగానే మేలు చేస్తాయా?




ప్రజల్లో ఆరోగ్యంపట్ల శ్రద్ధ, అవగాహన రోజు రోజుకూ పెరుగుతున్నాయి. మరోవైపు కొత్త ఆహారపు అలవాట్లు కూడా పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం 'హెల్తీ డైట్స్' పేరుతో అనేక రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటున్నాయి. ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయంటూ ప్రత్యేకంగా ప్యాక్ చేసిన ఫుడ్స్ లభిస్తున్నాయి. ఇక ఫలానా బ్రాండ్ పదార్థాలు లేదా డైట్స్ వాడితే ఆరోగ్యంగా ఉంటారనే ప్రకటనలకు కొదువేం లేదు. హెల్తీగా ఉండాలంటే తగినంత ప్రోటీన్ అవసరమని కొందరు, గ్లూటెన్-ఫ్రీ ప్రొడక్ట్స్ మేలు చేస్తాయని మరికొందరు అంటుంటారు. ఇలాంటి ప్రచారాల్లో నిజమెంత? వాస్తవానికి తరచూ ప్రచారంలో ఉండే కొన్ని ఆహార పోకడలు నిజానికి మంచిది కాదని ఆహార నిపుణులు చెప్తున్నారు. అవేంటో చూద్దాం. ఫ్యాట్ ఫ్రీ ప్రొడక్ట్స్: మీరు అధిక బరవు పెరిగితే ఏం ఆలోచిస్తారు? త్వరగా తగ్గాలని భావిస్తారు. ప్రజల్లో ఇటువంటి ఆలోచనను కొన్ని వ్యాపార సంస్థలు తమ లాభాలకోసం వాడేసుకుంటున్నాయి. నిజానికి బరువు తగ్గడానికి కొవ్వులేని లేదా తక్కువ కొవ్వు కలిగిన ఆహారం కీలకం. కాబట్టి ఇటువంటి సమాచారంతో ఉండే ప్యాకేజింగ్ ఫుడ్స్ ప్రజలు మార్కెట్లో లేదా ప్రకటనల్లో చూసినప్పుడు అట్రాక్ట్ అవుతారు. కానీ నిజానికి ఫ్యాట్ ఫ్రీ ప్రొడక్ట్స్ మంచిది కాదు. కొవ్వు కూడా అవసరం మేరకు రోజువారీ డైట్‌లో (గింజలు, అవకాడో వంటివి) 20 నుంచి 35% వరకు ఉండాలి. లేకపోతే లో ఫ్యాట్ ప్రాబ్లమ్స్ అయిన అలసట, చర్మ సమస్యలతో సహా వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. పైగా ఒక ఉత్పత్తిలో కొవ్వు కొరతను భర్తీ చేయడానికి, తయారీదారులు ఎక్స్‌ట్రా షుగర్, ఇతర ఆహారాలను మిక్స్ చేస్తుంటారు. కాబట్టి మార్కెట్ ఫుడ్స్ వాస్తవానికి మంచిది కాదు. క్లీనింగ్ జ్యూస్: మీరు సీజన్ల వారీగా పొందలేని కొన్ని పండ్లకు సంబంధించిన జ్యూస్, ప్యాకేజింగ్ డ్రింక్స్ రూపంలో లభిస్తుంటాయి. ఉదాహరణకు మజా, యాపిల్ జ్యూస్ వంటివి మనం చూస్తుంటాం. వీటిని తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని చెప్తుంటారు. మార్కెట్లో అదే ప్రచారం జరుగుతూ ఉంటుంది. కొంత వరకు జీర్ణ వ్యవస్థను డిటాక్స్‌పై చేయడంలో సహాయపడతాయి కావచ్చు. కానీ అదే పనిగా తీసుకుంటూ ఉంటే మాత్రం ప్రమాదమే. వాస్తవానికి జ్యూస్ క్లీన్‌లలో ప్రోటీన్, ఇతర ముఖ్యమైన పోషకాలు ఉండవు.

# నాచురల్ పద్ధతిలో దోమల బెడదకు చెక్..!




ఈమధ్య చాలా మంది ఇళ్లల్లో దోమలు సర్వసాధారణంగా ఉంటున్నాయి.. అయితే గతంలో ఎక్కువగా వర్షాకాలంలో మాత్రమే ఇవి కనిపిస్తూ ఉండేవి కానీ ప్రస్తుతం ఉన్న కాలంలో ఎక్కువగా ఉంటున్నాయి..మారిన వాతావరణం వల్ల ఇవి ఇళ్లలో ఎక్కువగా కనిపిస్తున్నాయి.. చలికాలంలో కాస్త ఎక్కువగా ఉన్నప్పటికీ ఇప్పుడు అన్ని సీజన్లోని ఎక్కువగా ఉంటున్నాయి.. ఈ సీజన్లో ఎక్కువగా కరెంట్ కోత ఉంటుంది.. ఈ సమయంలోనే దోమలు మరింత ఇబ్బంది పెడుతూ ఉంటాయి ప్రజలను.. రాత్రి పగలు అనే తేడా లేకుండా కుడుతూనే ఉంటాయి. దీనివల్ల మలేరియా, డెంగి వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది.. అయితే కొన్ని రకాలు చిట్కాలను పాటించడం వల్ల ఇంట్లోనే ఉండే దోమలు సైతం బయటికి తరిమేయవచ్చు.. దోమల బెడద నుంచి వదిలించుకోవడానికి చాలా మంది.. ఎక్కువగా మస్కిటో కాయిల్స్, రీఫిల్స్ లను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే వాటి ద్వారా వచ్చే గాలిని బీల్చడం వల్ల ఎన్నో రకాలైన సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తుంటాయని వైద్యులు తెలియజేస్తూ ఉంటారు.. అలా కాకుండా నేచరల్ గానే దోమలను బయటికి పారాదోలాలి అంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరిపోతుంది.

# విటమిన్ బి కాంప్లెక్స్ తీసుకుంటున్నారా.....!



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి విటమిన్లు అలాగే అనేక పోషకాలు అవసరం. ఈ విటమిన్ లలో బి కూడా ఎంతో ముఖ్యమైనది. ఈ విటమిన్ బి కాంప్లెక్స్ మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇది శరీరంలోని జీవక్రియలను మెరుగుపరచడమే కాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. శాకాహారులలో ఈ విటమిన్ లోపం సర్వసాధారణం అని చెప్పవచ్చు. విటమిన్ బి లోపం ఉన్న వారిలో కొంతమంది వైద్యుల సలహా లేకుండా విటమిన్ బి కాంప్లెక్స్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభిస్తారు. వైద్యుల సలహా లేకుండా సప్లిమెంట్స్ తీసుకోవడం ప్రాణాంతకం అని వైద్యనిపుణులు అంటున్నారు. తరచుగా విటమిన్ బి సప్లిమెంట్ తీసుకుంటే ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి, వైద్యనిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గుండె సమస్యలు..: వైద్యనిపుణుల అభిప్రాయం ప్రకారం నియాసిన్ విటమిన్ బి కాంప్లెక్స్‌లో ఒక భాగం. ఇది మీ గుండె ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తుంది. దానిని ఎక్కువగా వాడడం వలన హృదయ స్పందనలో హెచ్చుతగ్గులు లేదా ఇతర సమస్యలను కలిగిస్తుంది. అలాగే విటమిన్ బి కాంప్లెక్స్ మనిషి నాడీ వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. దాని అధిక మోతాదులో వాడితే కండరాల బలహీనత, నడక, జలదరింపు వంటి సమస్యలను కలిగిస్తుంది. చర్మ పరీక్ష..: విటమిన్ బి కాంప్లెక్స్‌ను ఇంజెక్షన్ రూపంలో తీసుకునే ముందు చర్మపరీక్షలు చేసుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. దానిని నిర్లక్ష్యం చేస్తే మీ చర్మం మీద ఎర్రటి దద్దుర్లు, మొటిమలు, ముడతలు, చికాకు వంటి సమస్యలను ఎదురవుతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. అందుకే డాక్టర్ సలహా లేకుండా విటమిన్ బి కాంప్లెక్స్‌ను ఉపయోగించకూడదని చెబుతున్నారు. జీర్ణవ్యవస్థ పై ప్రభావం..: విటమిన్ బి శరీరంలో శక్తికి ఒక ముఖ్యమైన మూలం. మీరు దాని అధిక మోతాదును తీసుకున్నప్పుడు నిద్రపోయే విధానంలో మార్పులు రావచ్చు. జీవక్రియను మెరుగుపరచడానికి ఉపయోగించే ఈ విటమిన్, అధిక మొత్తంలో తీసుకుంటే జీర్ణవ్యవస్థ పై ప్రభావం చూపిస్తుంది.

# సాల్ట్ టీతో ఎన్నో అద్భుత ప్రయోజనాలు?




చక్కెర కలిపిన టీ మనం సాధారణంగా తాగుతూ ఉంటాం. కానీ ఉప్పు కలిపిన టీ ఎప్పుడైన తాగారా? ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కొందరు అల్లం టీ, ఇలాంచి టీ, పుదీనా టీ, బెల్లం టీ, బ్లాక్ టీ, మిల్క్ టీ, మసాలా టీ, గ్రీన్ టీ , హెర్బల్ టీ ఇలా ఎన్నో వెరైటీల్లో టీ తయారు చేస్తారు. అయితే కొందరికి టీ అతిగా తాగే అలవాటు ఉంటుంది. దీని వల్ల వారికి రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. మితంగా టీ తాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు ఆ టీకి కొద్దిగా ఉప్పు కలిపి తాగితే మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఉప్పులో శరీరానికి అవసరమైన మినరల్స్ ఉంటాయి. కాబట్టి ఈ విధంగా టీలో ఉప్పు కలపడం మీ మొత్తం ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ టీ మైగ్రేన్‌లను తగ్గిస్తుంది. మైగ్రేన్ అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. ఓ మోస్తరు ఉప్పుతో టీ తాగడం అలవాటు చేసుకోవడం వల్ల మైగ్రేన్ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.రోగనిరోధక జీవక్రియకు మేలు చేస్తుంది. సాల్టెడ్ టీ తాగడం వల్ల శరీరం రోగనిరోధక శక్తి ఇంకా జీవక్రియను పెంచుతుంది. సాల్టెడ్ టీ తాగడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.ఈ టీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. టీలో కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం హైడ్రేట్ గా ఉంటుంది.ఇక ఉప్పులో సోడియం మరియు క్లోరైడ్ ఉంటాయి. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి సహాయపడుతుంది. కండరాల ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిది.ఈ టీ తయారు చేయడం చాలా ఈజీ పని. మామూలుగా చేసే టీలో కాస్త ఉప్పు వేస్తే సరిపోతుంది. ఇలా తయారు చేసిన టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. దీనివల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్, ఫ్లూయిడ్స్ బ్యాలెన్స్ మెరుగవుతుంది. కణజాలంలోకి పోషకాలు మరింత సులభంగా చేరుతాయి. సాల్ట్ టీ రక్తపోటు నియంత్రణకు, కడుపులో కావాల్సినంత జీర్ణరసం ఉత్పత్తికి తోడ్పడుతుంది. రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది. ఇన్ఫెక్షన్ల బెడద తప్పుతుంది. చలికాలం ముగుస్తున్న సమయంలో కనీసం రెండు సార్లు ఈ టీ తాగాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. జపాన్, యూరప్ వంటి దేశాలలో ఈ రకమైన టీ ఎక్కువగా తాగుతారు. టీలో కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం హైడ్రేట్ గా ఉంటుంది.ఇక ఉప్పులో సోడియం మరియు క్లోరైడ్ ఉంటాయి. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి సహాయపడుతుంది.

# ఈ లక్షణాలుంటే హైబీపి ఖాయం....?





ఈ రోజుల్లో హైబీపీ సమస్యతో ఇబ్బందిపడుతోన్న వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల వల్ల తక్కువ వయసులో చాలా మంది బీపీ బారిన పడుతున్నారు.కొన్ని సందర్భాల్లో అయితే హైబీపీ వల్ల స్ట్రోక్, గుండెపోటుకు కూడా కారణమవుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అయితే ఇదిలా ఉంటే శరీరంలో బీపీ పెరగడం వల్ల ఎన్నో రకాల దుష్ప్రభావాలు కనిపిస్తాయి. కొన్ని రకాల లక్షణాల వల్ల బీపీని ముందుగానే గుర్తుంచవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఛాతి సమస్యలు ఈజీగా తగ్గే టిప్స్...?



ఛాతి సమస్యలు ఇంకా దగ్గుతో బాధపడే వారు నీటిలో తులసి ఆకులు వేసి మరిగించాలి. తరువాత ఈ నీటిని వడకట్టి అందులో తేనె వేసి కలిపి తీసుకోవాలి. దగ్గు, కఫాన్ని తగ్గించడంలో తులసి ఆకుల టీ చక్కగా పని చేస్తుంది. వెల్లుల్లి రెమ్మలను నోటిలో వేసుకుని నమలడం అలాగే వెల్లుల్లిని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని తీసుకోవడం వల్ల దగ్గు సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది.వెల్లుల్లిలో ఉండే యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ ను తగ్గించడంలో మనకు సహాయపడతాయి. అలాగే రాత్రి నిద్రపోయే ముందు తల కింద ఎత్తైన తలగడను ఉంచి నిద్రపోవాలి. లేదా తలవైపు మంచం ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల రాత్రిపూట దగ్గు రాకుండా ఉంటుంది. ఈ విధంగా ఈ ఇంటి చిట్కాలను పాటించడం వల్ల దగ్గు, కఫం, ఛాతిలో మరియు గొంతులో ఉండే అసౌకర్యం వంటి సమస్యల నుండి చక్కటి ఉపశమనం కలుగుతుంది.అలాగే దగ్గు, ఛాతిలో అసౌకర్యం, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు వేడిపాలల్లో పసుపు కలిపి తీసుకోవాలి.

# డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల్లో దెబ్బతినే పార్ట్స్...




దేశవ్యాప్తంగా మధుమేహం బారిన పడే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. దేశంలో సగానికి సగానికి పైగా మందికి ఈ వ్యాధిపై అవగాహన లేదు. ఆహారపు అలవాట్ల నుంచి నిద్రలేమి, శారీరక వ్యాయామం లేకపోవడం, అధిక ఒత్తిడి వంటి కారణాల వల్ల టైప్ -2 డయాబెటిస్‌కు కారణమవుతున్నాయి. ఈ దీర్ఘకాలిక వ్యాధి లక్షణాలను స్టార్టింగ్ స్టేజ్ లో చాలా మంది గుర్తించలేరు. రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగినప్పుడు అలసట, కాళ్లు తిమ్మిరి, ఊబకాయం వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తంలోని షుగర్ లెవల్స్ బాడీలోని ఇతర పార్ట్స్ ను కూడా ప్రభావితం చేస్తాయంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. గుండె: రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడం వల్ల హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంటుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు గెండెను దెబ్బతీస్తాయి కాబట్టి చక్కెర స్థాయిలు కంట్రోల్ లో ఉంచుకోవాలి. కళ్లు: డయాబెటిస్ కంటి సమస్యలను పెంచుతుంది. కంటిలో శుక్లాలు వంటి ప్రాబ్లమ్స్ ఏర్పడతాయి. అధిక షుగర్ లెవల్స్ కారణంగా రెటీనాలోని రక్త నాళాలు దెబ్బతింటాయి.

గరుడ వార్త


# తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక



బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.



# శ్రీవిష్ణు చిత్ర టైటిల్ స్వాగ్

రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు . శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన

'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రొడక్షన్ నెం 32 చిత్రానికి 'స్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ.. స్టోరీ ఆఫ్ ది టైటిల్ 'స్వాగ్' వీడియోను మేకర్స్ విడుదల చేశారు.

# విశ్వక్ సేన్ 'గామి' ట్రైలర్ వచ్చేసింది.. హాలీవుడ్ రేంజ్ విజువల్స్..




విశ్వక్ సేన్ అఘోరగా నటిస్తూ ఆడియన్స్ ముందుకు తీసుకు వస్తున్న సినిమా 'గామి'. దాదాపు నాలుగేళ్లుగా పాటు షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం నుంచి ఇటీవల రిలీజైన పోస్టర్స్, టీజర్, మేకింగ్ వీడియోలు ప్రేక్షకులని బాగా ఆకట్టుకున్నాయి.దీంతో సినిమా పై మంచి అంచనాలే క్రియేట్ అయ్యాయి. టాలీవుడ్ నుంచి మరో సూపర్ హిట్ మూవీ రాబోతుందంటూ నెటిజెన్స్ కామెంట్స్ చేస్తూ వచ్చారు.ఇక మార్చి 8కి రిలీజ్ అయ్యేందుకు సిద్దమవుతున్న ఈ సినిమా నుంచి తాజాగా ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ట్రైలర్ లో మొత్తం ముగ్గురి కథలు చూపించారు. ఒక పాత్ర ఊరిలో దేవదాసిగా ఉన్న మహిళ, మరో పాత్ర పరిశోధనశాలలో బంధీగా ఉన్న ఓ కుర్రాడు, మూడో పాత్ర హీరో అఘోర. ఈ మూడు పాత్రల్లోని కథ చాలా ఇంటెన్స్ తో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ట్రైలర్ లోని విజువల్స్ అయితే టాప్ నాచ్ ఉన్నాయి. హాలీవుడ్ రేంజ్ లో ప్రతి సీన్ కనిపిస్తుంది. ఆ ట్రైలర్ వైపు మీరు ఓ లుక్ వేసేయండి.



# దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం

మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు.

# సిన్సియర్ పోలీసాఫీసర్ కథ.. స్పిరిట్






'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు.

ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్

ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

# రామ్‌దేవ్ బాబాపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు...

బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. ఆ తర్వాత బుధవారం ఉదయం పతంజలి ఫుడ్స్ షేర్లలో దాదాపు 4 శాతం క్షీణత కనిపించింది. డ్రగ్స్ ప్రకటనలలో తప్పుదారి పట్టించే వాదనలు చేయబోమని వాగ్దానం చేసినందుకు రామ్‌దేవ్ పతంజలి ఆయుర్వేద్, దాని మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణకు సుప్రీంకోర్టు మంగళవారం ధిక్కార నోటీసు పంపింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన కంపెనీల షేర్లలో కనిపిస్తోంది. కేవలం 105 నిమిషాల్లోనే రామ్‌దేవ్ కంపెనీకి దాదాపు రూ.2300 కోట్ల నష్టం వాటిల్లింది. మంగళవారం సుప్రీంకోర్టు ఏం చెప్పిందో, ఆ తర్వాత కంపెనీ షేర్ల గణాంకాలు మార్కెట్‌లో ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం. గుండె జబ్బులు, ఆస్తమా వంటి వ్యాధులను నయం చేస్తాయంటూ పతంజలి ఉత్పత్తులను ప్రచారం చేయకుండా సుప్రీంకోర్టు నిషేధించింది. భారతీయ వైద్య సంఘం (ఐఎంఏ) కోర్టులో పతంజలి ప్రకటనతో సహా, ది హిందూ వార్తాపత్రికలో చేసిన ప్రకటన, యోగా సహాయంతో మధుమేహం, ఆస్తమాను పూర్తిగా నయం చేస్తుందని కంపెనీ విలేకర్ల సమావేశంలో పేర్కొన్న సాక్ష్యాలను కోర్టులో సమర్పించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది.




## కుప్పకూలిన మార్కెట్లు!



బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 790 పాయింట్లకు పైగా పతనమవడంతో బుధవారం ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద రూ.6 లక్షల కోట్ల మేర క్షీణించింది. ఇది 790.34 పాయింట్లు క్షీణించి 72,304.88 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 872.93 పాయింట్లు పడి 72,222.29 వద్దకు చేరుకుంది. బీఎస్ఈ -లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ (ఎంక్యాప్) రూ.6,02,338.56 కోట్లు తగ్గి రూ.3,85,97,298.49 కోట్లకు చేరింది. "గురువారం ఎఫ్అండ్‌వో గడువు ముగియడానికి ముందు పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలను ఆశ్రయించారు. బలహీనమైన ఆసియా మార్కెట్ సంకేతాలు, డౌ ఫ్యూచర్స్ ప్రతికూల ప్రారంభం నేపథ్యంలో బెంచ్‌మార్క్ సెన్సెక్స్ కీలకమైన 73 వేల మార్క్ దిగువన ముగిసింది. రోజంతా ప్రాఫిట్‌బుకింగ్ జరిగింది" అని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సే అన్నారు. రిలయన్స్, బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాల వల్ల కూడా సూచీలు నేలచూపులు చూశాయి. సెన్సెక్స్ కంపెనీలలో పవర్ గ్రిడ్ అత్యధికంగా 4.43 శాతం పడిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2 శాతం నష్టపోయింది. మారుతీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, జేఎస్‌డబ్ల్యు స్టీల్, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, రిలయన్స్ టైటాన్ షేర్లూ నష్టాలను మూటగట్టుకున్నాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎయిర్‌టెల్ లాభపడ్డాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 1.94 శాతం క్షీణించగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.82 శాతం తగ్గింది. అన్ని సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుటిలిటీస్ 2.82 శాతం, చమురు గ్యాస్ 2.19 శాతం, రియల్టీ 2.12 శాతం, టెలికమ్యూనికేషన్ 1.92 శాతం, సేవలు 1.89 శాతం, కమోడిటీలు 1.85 శాతం క్షీణించాయి. ఆసియా మార్కెట్లలో, సియోల్ లాభాలతో స్థిరపడగా, టోక్యో, షాంఘై, హాంకాంగ్ నష్టాలతో ముగిశాయి.

## రాష్ట్రంలో 10 ఫార్మా విలేజ్‌లు




**హైదరాబాద్ :** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 21వ బయోఏషియా-2024 వార్షిక సదస్సును మంగళవారం హెచ్ఐసీసీలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో తెలంగాణ వ్యాప్తంగా 10 ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైందని చెప్పారు. దీంతో మౌలిక సదుపాయాలతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతేగాక 5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే రూ.2,000 కోట్ల పెట్టుబడితో 300 ఎకరాల్లో త్వరలో జీనోమ్ వ్యాలీ రెండో దశను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చేవారికి ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను తొలుత ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరయ్యే రీతిలోనే వీటిని తెస్తున్నట్టు చెప్పారు. ఇక ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక సందర్భంగా రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు గుర్తుచేశారు. ఈ క్రమంలోనే హైదరాబాదీ సంస్థలతో ఆయా దేశాల కంపెనీలు జట్టు కడుతుండటం, నగరంలో వివిధ పెట్టుబడులకు దిగుతుండటంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. కోవిడ్ అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలున్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న బయోఏషియా సదస్సు ప్రాధాన్యత సంతరించుకున్నదని పేర్కొన్నారు. అయితే కరోనా ప్రపంచానికి భయాన్ని కల్పిస్తే, హైదరాబాద్ నమ్మకాన్ని కల్పించిందన్నారు. ఆరోగ్య సమస్యలనేవి మానవాళి మొత్తానికి ఒకేలా ఉంటాయన్న ఆయన.. వాటి పరిష్కారానికి అంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను కోవిడ్ చాటిచెప్పిందన్నారు. హైదరాబాద్ నేడు లైఫ్‌సైన్సెస్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఎదిగిందని, కోవిడ్ కారణంగా ప్రపంచమంతా భయంతో అతలాకుతలమైన సందర్భంలో మూడు వ్యాక్సిన్లలో ఒకటి ప్రపంచానికి నగరంలోని సంస్థే అందించిందని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా బయోఏషియా సదస్సు ఫార్మా, జీవశాస్త్రాల రంగం అభివృద్ధికి తోడ్పడుతూ మొత్తం ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని కొనియాడారు. ఐటీ, సాఫ్ట్‌వేర్, రిసెర్చ్, స్టార్టప్స్‌కూ హైదరాబాద్ క్యాపిటల్‌గా మారిందన్నారు. విధానాలు, మౌలిక సదుపాయాలపరంగా పరిశ్రమకు సహకరించేందుకు, ఇందుకు అవసరమైన ఎకోసిస్టంను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సీఎం భరోసా ఇచ్చారు.

## దూసుకుపోతున్న క్రిప్టో మార్కెట్లు......!




ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ మళ్లీ పుంజుకుంటోంది. తాజా ర్యాలీతో మూడేళ్ల గరిష్ఠాన్ని తాకింది. 2021 తర్వాత తొలిసారి 60 వేల డాలర్ల స్థాయిని తాకింది. ప్రస్తుతం ఎగువన ట్రేడింగ్ అవుతోంది. మరో క్రిప్టో కరెన్సీ ఎథేరియం సైతం 3200 మార్క్ ఎగువన కొనసాగుతోంది. 2022 తర్వాత ఈ క్రిప్టోకు ఇదే గరిష్ఠ కావడం గమనార్హం. అయితే, క్రిప్టో కరెన్సీలు, ముఖ్యంగా బిట్ కాయిన్ ఇంతలా పెరిగేందుకు గల కారణాలేంటో చూద్దాం. అమెరికాకు చెందిన ప్రముఖ క్రిప్టో ఇన్వెస్టర్, సాఫ్ట్ వేర్ సంస్థ మైక్రో స్ట్రాటజీ.. ఇటీవల 155 మిలియన్ డాలర్లు వెచ్చించి 3 వేల బిట్ కాయిన్లను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. దీనికి తోడు బిట్ కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ కు అమెరికా ఆమోదం తెలపడం కూడా క్రిప్టో కరెన్సీలు రాణించేందుకు మరో కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంతోనే బిట్ కాయిన్ లో చాలా రోజుల తర్వాత మళ్లీ కొనుగోళ్లు వెల్లువెత్తున్నట్లు పేర్కొంటున్నాయి. 2021 లో క్రిప్టో కరెన్సీలు పరుగులు పెట్టాయి. ఆ ఏడాది జీవన కాల గరిష్ఠాలను అందుకున్నాయి. బిట్ కాయిన్ ఓ దశలో 60 వేల డాలర్ల మార్క్ కూడా దాటింది. ప్రపంచ వ్యాప్తంగా వీటిల్లో పెట్టుబడులు పెట్టే వారు భారీగా పెరిగారు. వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. చైనా, రష్యాలు క్రిప్టో కరెన్సీలను బ్యాన్ చేయడం.. రెండు సార్లు క్రిప్టో మార్కెట్లపై కొందరు కేటుగాళ్లు హ్యాకింగ్ కు పాల్పడడంతో మార్కెట్ పడిపోయింది. దాంతో పాటు ఇండియాలో ట్యాక్స్ 30శాతం విధించడంతో మన దేశంలో కూడా క్రిప్టో పై ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఆ సమయంలో చాలామంది ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. మార్కెట్ భారీగా పడిపోవడంతో చాలా మంది కోట్లాది రూపాయలు నష్టపోయారు. ఇన్వెస్టర్లు ఇంట్రెస్ట్ చూపకపోవడంతో ఇన్నాళ్లు క్రిప్టో మార్కెట్ చాలా వరకు డౌన్ అయింది. చాలా రోజుల పాటు క్రిప్టో కరెన్సీలు కనిష్ఠ స్థాయిల్లో కొనసాగాయి. ముఖ్యంగా బిట్ కాయిన్ 20 వేల డాలర్ల స్థాయిలోనే ట్రేడింగ్ జరిపింది. అయితే, ఇప్పుడు రెండేళ్ల తర్వాత మళ్లీ బిట్ కాయిన్ పుంజుకోవడం గమనార్హం.

## పేటీఎంకు భారీ ఊరట.....!



ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అయితే, ఆ ఆంక్షలు పేటీఎంపై ఏమాత్రం ప్రభావం చూపించడం లేదంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గురుగావ్‌కు కేంద్రంగా బిజినెస్ కన్సల్టింగ్ అండ్ సర్వీస్ కంపెనీ డేటామ్ ఇంటెలిజెన్స్..అంతేకాదు ఈ సర్వేలో పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోబోతుందోనని తెలుసుకునేందుకు 21శాతం మంది వ్యాపారస్థులు ఎదురు చూస్తున్నారు. 13 శాతం మంది పేటీఎం నుంచి ఇతర పేమెంట్ అప్లికేషన్‌లను వినియోగించేందుకు సిద్ధమయ్యారు. పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ చర్యలు పేటీఎంపై ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపలేకపోయాయని తెలిపింది. ఇప్పటికీ 59 శాతం మంది వ్యాపారస్తులు పేటీఎంనే వినియోగిస్తున్నట్లు స్పష్టం చేసింది. డేటామ్ ఇంటెలిజెన్స్ ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు 12 నగరాల్లో 2వేల మందిని సర్వే చేసింది. అందులో ఈ ఫలితాలు వచ్చినట్లు పేర్కొంది. అంతేకాదు ఈ సర్వేలో పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోబోతుందోనని తెలుసుకునేందుకు 21శాతం మంది వ్యాపారస్థులు ఎదురు చూస్తున్నారు. 13 శాతం మంది పేటీఎం నుంచి ఇతర పేమెంట్ అప్లికేషన్‌లను వినియోగించేందుకు సిద్ధమయ్యారు. దీంతో పాటు 76 శాతం మంది నగదు చెల్లింపుల కోసం పేటీఎంను ఉపయోగించేందుకు మద్దతు పలుకుతుండగా 41 శాతం మంది ఫోన్‌పే, 33 శాతం మంది గూగుల్‌పే, 18 శాతం మంది భారత్ పేని ఉపయోగిస్తున్నారు. సర్వే చేసిన 58 శాతం వ్యాపారులకు పేటీఎంకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆ తర్వాత ఫోన్‌పేకి 23 శాతం, గూగుల్ పేకి 12 శాతం, మూడు శాతం భారత్‌పే వైపు మొగ్గు చూపుతున్నారు. ఆర్‌బీఐ వరుస కఠిన నిర్ణయాలతో పేటీఎం భారీగా నష్టపోతుంది. అయినప్పటికీ ఆర్‌బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం ప్రతినిధులు వ్యాపారస్థులతో వరుసగా భేటీ అవుతున్నారు. దీంతో వ్యాపారుల్లో పేటీఎంపై నమ్మకం కొనసాగడానికి కారణమని సర్వే నివేదిక హైలెట్ చేసింది.

## ఉద్యోగులను మానిటర్ చేసేందుకు సాఫ్ట్‌వేర్ సంస్థల నయా ఎత్తుగడ ఏఐ సాయంతో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులపై ప్రత్యేక దృష్టి....



ఆఫీస్‌లో ఉద్యోగులపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థలు ఉన్నా వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులపై నిఘా పెట్టేందుకు కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలు కొత్త దారులు వెతుకున్నాయి. ముఖ్యంగా ఏఐ సాయంతో ఉద్యోగుల నిఘా పెడుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వాల్‌మార్ట్, డెల్టా, టి-మొబైల్, చెవ్రాన్ మరియు స్టార్‌బక్స్ వంటి బెహెమోత్‌లు ఉద్యోగుల సంభాషణలను పర్యవేక్షించడానికి స్టార్ట్-అప్ సంస్థ నుంచి సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయని నివేదికల ద్వారా తెలుస్తోంది. కంపెనీలు అవేర్ అనే స్టార్టప్ కంపెనీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఉద్యోగులపై నిఘా ఉంచాయి. ప్రపంచవ్యాప్తంగా కరోనా సృష్టించిన విలయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఉద్యోగస్తులు ఆఫీస్‌కు రాకుండా వర్క్ ఫ్రమ్ హోమ్ చేసేలా అన్ని కంపెనీలు అవకాశం కల్పించాయి. ముఖ్యంగా ఇప్పటికీ కూడా కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్‌ను ఇస్తున్నాయి. అయితే ఆఫీస్‌లో ఉద్యోగులపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థలు ఉన్నా వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులపై నిఘా పెట్టేందుకు కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలు కొత్త దారులు వెతుకున్నాయి. ముఖ్యంగా ఏఐ సాయంతో ఉద్యోగుల నిఘా పెడుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తాం

హైదరాబాద్ : పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ



రూపొందించి అమలు చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే అత్యుత్తమ పర్యాటక, ఆతిథ్య ఉన్నత విద్యా, శిక్షణ సంస్థగా నిథమ్ ను తీర్చిదిద్దుతామని అన్నారు. శుక్రవారం గచ్చిబౌలీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) సంస్థను, అలాగే హైటెక్ సిటీ లోని శిల్పారామంను జూపల్లి కృష్ణారావు సందర్శించారు. మొదటగా నిథమ్ లోని అకడమిక్ బ్లాక్ లోని క్లాస్ రూంలు, హాస్పిటాలిటీ బ్లాక్ లోని కిచెన్, బేకరీ, ట్రైనీ రెస్టారెంట్ మాక్ రూమ్స్, తరగతి గదులను మంత్రి పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బెంచ్ పై కూర్చొని విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పర్యాటక, ఆతిథ్య రంగానికి ప్రాధాన్యం పెరుగుతుందని, దీంతో ఉపాధి అవకాశాలకు పెరుగుతున్నాయని, హెూటల్ మేనేజ్‌మెంట్ అండ్ హాస్పిటాలిటీ కోర్సులు పూర్తి చేసుకున్న వారు సులువుగానే ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా తమకు అందిస్తున్న ప్రపంచ స్థాయి సౌకర్యాలను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకొని తెలంగాణ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. బోధన, భోదనేతర ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూజీసీ స్కేల్ ప్రకారం వారికి వేతనాలు అందేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. నిథమ్ లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ఉపకరణాలు, కొత్త కోర్సులు, తదితర అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. అనంతరం నిథమ్ నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్ ల పాత్ర కీలకమని, వారు పర్యాటక ప్రాంతాలు, చరిత్ర గురించి పరిజ్ఞానం ఉండాలన్నారు. అంతే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని, గైడ్స్ కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్స్ లను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని, దీనికి ఐఎఫ్ఎల్ యుతో అసోసియేట్ కావాలని అన్నారు. కొత్త కోర్సులు, ఆ తర్వాత మాదాపూర్ లోని శిల్పారామాన్ని మంత్రి జూపల్లి సందర్శించారు. ఈ సందర్భంగా శిల్పారామం నిర్వహణ, అభివృద్ధిపై ఎథ్నిక్ హాల్ లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రపంచమే కుగ్రామంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా పర్యాటక, ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవడం వల్ల అత్యధిక వేతనాలు పొందవచ్చని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో శిల్పారామం నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని లోతుగా అధ్యయనం చేసి శిల్పారామం ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ, నిథమ్ డైరెక్టర్ కె. నిఖిల, టిఎస్ టిడిసి ఎండి రమేష్ నాయుడు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు నిథమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మిషెల్ జె ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డను సరిచేయండి...

## వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దు : నిరంజన్ రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.




మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలి. కానీ రైతుల పొలాలను ఎండబెట్టకూడదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమే. ఇది కాకుండా సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు, పంప్ హౌస్‌లు, అండర్ గ్రౌండ్ టన్నెళ్లు, రిజర్వాయర్లు, ఓపెన్ కెనాళ్లతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సిస్టమ్ అభివృద్ధి చేసి ఉన్నదని తెలిపారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్బుద్ధితో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తాం.. ఇంటికో వంద మందిని జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీనిని రిపేర్ చేయించుకుంటాం. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దు.. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోవడంతో రైతులు అవస్థపడుతున్నారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

**నీటి లభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్**

నీటి లభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్‌ను నిర్మించామని తెలిపారు. తుమ్మిడిహట్టిని వదిలిపెట్టింది అందుకే. ప్రాజెక్టు అంతిమలక్ష్యం రైతులకు సాగునీరు అందించడమే. 2007లో తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. నాడు కేంద్రంలో, రాష్ట్రంలో, పక్కన ఉన్న మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. కానీ నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను మహారాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తిరస్కరించిందని గుర్తు చేశారు. 2007 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అనుమతి తీసుకోలేదు. అప్పుడు మంత్రిగా ఉన్న ఉత్తమ్ ఇప్పుడు కేసీఆర్ తుమ్మిడిహట్టి వద్ద కట్టాల్సి ఉండె అని మాట్లాడడం అత్యంత చెత్తగా, జుగుప్సాకరంగా ఉందని ధ్వజమెత్తారు.

**కేసీఆర్ రికార్డు సమయంలో నిర్మించారు..**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అటు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, ఇటు కేంద్రాన్ని ఒప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలతో పాటు రైతులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాంగ్రెస్ మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం దశాబ్దాల పాటు సాగదీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని జీర్ణించుకోలేక లేని అభాండాలని వేసి రాజకీయ లబ్ది కొరకు సత్య దూరం మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అనవసర పంతాలకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రయత్నం చేస్తుంది అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు.

**రైతుబంధు ఇచ్చేందుకు మూడు నెలల సమయం**

కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చారు. 24 గంటల ఉచిత కరెంట్ అందించారు. పంట పెట్టుబడి కూడా సాయం చేశారు. పండిన పంటను కొనుగోలు చేసి రైతుల ముఖాల్లో కేసీఆర్ సంతోషం చూశారని నిరంజన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ రైతులకు కరెంట్ కటకట, నీటికి కటకట, రైతుబంధుకు కటకట ఏర్పడింది. మూడెకరాల వరకు రైతుబంధు ఇచ్చేందుకు మూడు నెలల సమయం తీసుకున్నారు. కాంగ్రెస్ వచ్చాక ఏర్పడిన దుర్భర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు గమనించాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.

# ఏపీ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్.. టీడీపీ, జనసేనకు హ్యాండిచ్చి ఆపరేషన్ ఆంధ్రప్రదేశ్‌పై బీజేపీ ఫోకస్!

ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీ-జనసేనకు బీజేపీ షాకిచ్చేందుకు సిద్ధమయ్యింది. నిన్నమొన్నటిదాకా టీడీపీ, జనసేన పొత్తు ఉంటుందని భావించినప్పటికీ.. ఇప్పుడు బీజేపీ సొంతంగానే ఎన్నికల బరిలోకి దిగాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీతో పాటు ఢిల్లీలో తాజాగా జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే ఆపరేషన్ ఆంధ్రప్రదేశ్ పేరుతో బీజేపీ కొత్త స్కెచ్ వేస్తున్నది. కాపు సీఎం నినాదంతో ఏపీ ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ముందుకెళ్లిన కాషాయ పార్టీ.. ఏపీలో కూడా కాపు సీఎం నినాదంతో ముందుకెళ్తే సక్సెస్ అవుతామని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలుగు దేశం పార్టీ నుంచి కమ్మ, వైసీపీ నుంచి రెడ్లు సీఎంలుగా ఉన్నారు. కానీ ఏపీలో అతిపెద్ద సామాజికవర్గమైన కాపుల్లో మాత్రం ముఖ్యమంత్రులు లేరు. కాపు నేతగా పవన్ కళ్యాణ్‌కు మంచి గుర్తింపే ఉన్నప్పటికీ ఆయన సొంతంగా బరిలో దిగే ఆలోచనలో లేడు. కాపులు సీఎం అవ్వడం కల్లనే అన్నట్టుగా ఆయన వ్యవహార శైలి ఉన్నది. టీడీపీతో పొత్తులో భాగంగా కేవలం 24 సీట్లను మాత్రమే తీసుకోవడంపై కూడా కాపు నేతల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో కాపు సీఎం నినాదంతో ముందుకెళ్తే ఏపీలో సీట్లు పెంచుకోవడంతో పాటు, ఓటింగ్ పర్సెంటేజ్ కూడా గణనీయంగా పెరిగే ఛాన్స్ ఉందని బీజేపీ యోచిస్తోంది. దీనికి సంబంధించి బీజేపీ ఇప్పటికే గ్రౌండ్ వర్క్ కూడా మొదలుపెట్టింది. ఏపీ ఎన్నికల్లో సొంతంగా బరిలోకి దిగనున్న నేపథ్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తున్నది. ఆపరేషన్ ఆకర్ష్‌తో ఇతర పార్టీల నుంచి భారీగా నేతలను చేర్చుకోవాలని ప్లాన్ చేస్తున్నది.

## డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో అనర్థమే:

# రాహుల్ గాంధీ విమర్శ

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వాస్తవం ఏమిటంటే అది 'జంగిల్ రాజ్' గ్యారంటీ కావడమే అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం విమర్శించారు. యుపిలో శాంతి భద్రతల పరిస్థితిపై పార్టీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్త నిరసన ప్రదర్శనలు నిర్వహించగలరని రాహుల్ ప్రకటించారు. 'భారతీయ జనతా పార్టీ (బిజెపి), మోడీ మీడియా 'అసత్యాల వ్యాపారానికి' ఒడిగడుతున్న తీరుకు ఉత్తర ప్రదేశ్ శాంతి భద్రతల పరిస్థితి పెద్ద ఉదాహరణ' అని రాహుల్ 'ఎక్స్‌లో హిందీ పోస్ట్‌లో ఆరోపించారు. మహిళలపై ఇటీవల సాగుతున్న నేరాల కేసులను రాహుల్ ప్రధానంగా ప్రస్తావిస్తూ, మైనర్ సోదరీమణులు మృతదేహాలు కొన్ని చోట చెట్లకు వేలాడుతున్నాయని తెలియజేశారు. 'ఐఐటి బిహెచ్‌యు క్యాంపస్‌లో బిజెపి సభ్యుల దౌర్జన్య పరాకాష్టకు నిదర్శనం సామూహిక అత్యాచారం, వేరొక చోట ఒక మహిళా న్యాయమూర్తి న్యాయం చేకూరనందుకు ఆత్మహత్య చేసుకోవలసి వచ్చింది' అని ఆయన ఆరోపించారు. 'శాంతి భద్రత పరిస్థితి గురించి అదే పనిగా ప్రశంసలు చోటు చేసుకుంటున్న రాష్ట్రంలో ఇదీ పరిస్థితి' అని రాహుల్ విమర్శించారు. రాంపూర్‌లో పదవ తరగతి పరీక్షలు రాసి తిరిగి వచ్చిన అనంతరం ఒక దళిత విద్యార్థి ఇటీవల హత్యకు



గురైన ఉదంతాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. 'మోడీ మీడియా సృష్టించిన బోగస్ ప్రతిష్ఠ ప్రభావం నుంచి బయలకు వచ్చి, డబుల్ ఇంజన్ ప్రభుత్వం 'జంగిల్ రాజ్‌కు గ్యారంటీ' అయిన వాస్తవాన్ని చూడవలసిన సమయం ఇది' అని ఆయన సూచించారు. 'బిజెపి విధానానికి, ఈ నేరస్థుల కూటమికి వ్యతిరేకంగా ప్రతి జిల్లాలోను, ప్రతి తహసీల్‌లోను నిరసన ప్రదర్శనల ద్వారా ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తలు తమ వాణి వినిపిస్తారు' అని రాహుల్ ప్రకటించారు.

# మహాత్మా జ్యోతిబా పూలే విధానాలు విద్యార్థులు ఆచరించాలి: ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్

హైదరాబాద్: సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే ఆచరించి ప్రచారం చేసిన సత్య, ధర్మ తత్వశాస్త్రాన్ని విద్యార్థులు పాటించాలని కురుక్షేత్ర విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్ పేర్కొన్నారు. 'మహాత్మా జ్యోతిబా పూలే దృక్పథం - సమకాలీన ఆవశ్యకత' అనే అంశంపై ఓయూలోని జ్యోతిబా పూలే పరిశోధనా కేంద్రంలో శుక్రవారం రెండు రోజుల జాతీయ సదస్సు విసి రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీపై పూలే ప్రభావం ఉందని సత్య ధర్మం తత్వశాస్త్రం, సత్యం, న్యాయం, సమానత్వం, విద్య, సామాజిక సంస్కరణల పట్ల అతని అచంచలమైన నిబద్ధత భారతదేశ సామాజిక, మేధో చరిత్రలో మహెూన్నత వ్యక్తిగా నిలిపిందన్నారు. అదే విధంగా ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ డి. రవీందర్ యాదవ్ ప్రసంగిస్తూ సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన చారిత్రక సందర్భాల ఉన్నాయని, జ్యోతిబా పూలే లాంటి మహనీయులతో నేటి సమాజంలో వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనుభవిస్తున్నామన్నారు. నేటికీ ఓబిసి పేరుతో వెనకబడిన వర్గాలుగా పేర్కొనటం... మానసికంగా




వెనకబడిన వారిగా ముద్ర వేయటమేనని వెల్లడించారు. ఊహించలేని భవిష్యత్తు వైపు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సామాజిక శాస్త్రవేత్తల పాత్ర ఎనలేనిదని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యా నాయక్ ,ప్రొఫెర్లు నగేష్, రాములు, సిహెచ్. శ్రీనివాస్,సాయిలు, నర్శిములు, ప్రిన్సిపాల్స్, డీన్స్‌లు పాల్గొన్నారు.

# కాళేశ్వరం గొప్పతనాన్ని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్: పోచారం

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని, కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచం మొత్తం మెచ్చుకుందని, కానీ ప్రాజెక్టు గొప్పతనాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదని బాన్సువాడ ఎంఎల్‌ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా, రాష్ట్రంలో కరువును పారద్రోలేలా కెసిఆర్ నిర్మించారని చెప్పారు. ఆరు వందల మీటర్ల లోతు నుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప కార్యక్రమం కాళేశ్వరం ప్రాజెక్టని చెప్పారు. బిఆర్ఎస్ చలో మేడిగడ్డ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో కలిసి పోచారం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం నుంచి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో అక్కడక్కడ సాంకేతిక సమస్యలు రావడం సహజమని చెప్పారు. చిన్న చిన్న లోపాలను కాంగ్రెస్ భూతద్దంలో చూపిస్తున్నదని విమర్శించారు. పిల్లర్లు కుంగిపోతే మరమ్మతులు చేయాల్సింది పోయి రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ దగ్గర ఏదో జరిగిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. 86 పిల్లర్లకు 3 పిల్లర్లు కుంగిపోతే దాన్ని సరిచేయాలన్నారు. సాంకేతిక సమస్యను రాజకీయ చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా



పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 'కాళేశ్వరంలో మొత్తం196 స్కీం ఉన్నాయి. మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్న తాము ఎన్నడు బద్నాం చేయలేదు. కడెం ప్రాజెక్టు రెండుసార్లు తెగింది. మెడిగడ్డ కేవలం కుంగింది తెగలేదు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టకండి. రైతు ప్రయోజనాలకు అడ్డు పడొద్దని డిమాండ్ చేస్తున్నాం. వచ్చే వర్షాకాలం నాటికి సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్‌లో నీటిని నింపాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెడితే మీకే నష్టం.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన



నిజామాబాద్ : తెలంగాణలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఎండాకాలం రాకముందే నీటి కష్టాలు మొదలవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీటి కష్టాలు మొదలయ్యాయని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని పిట్లం మండలం బండపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో గత వారం రోజులుగా తాగు నీరు రావడం లేదని.. రోడ్డుపై ఖాళీ బిందెలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే మంచి నీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు డిమాండ్ చేశారు.

# రైతులపై, రాష్ట్రంపై పగ పట్టకండి : కెటిఆర్

జయశంకర్ భూపాలపల్లి: 'మాపై కోపం, రాజకీయ వైరం ఉంటే పగ తీర్చుకోండి ..కానీ రైతుల మీద.. రాష్ట్రం మీద పగ పట్టకండి' అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. బిఆర్ఎస్ ఇచ్చిన చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్‌పూర్ మండలం, మేడిగడ్డ బ్యారేజీని కెటిఆర్, పలువురు మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, రాజ్యసభ సభ్యులు, పార్టీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. 1.6 కిలోమీటర్ల విస్తీర్ణ బ్యారేజీ లో 50 మీటర్ల పరిధిలో ఒక సమస్య వచ్చిందని అన్నారు. 85 పిల్లర్లలో ఒక పిల్లర్‌లో సమస్య ఉందన్నారు. నిపుణులు బ్యారేజీని మరమ్మతు చేయవచ్చునని చెబుతున్నారని, కానీ చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు కొట్టుకుపోయిందని రాష్ట్ర ప్రభుత్వం చిల్లర ప్రచారం చేస్తోందని



ఆరోపించారు. రాజకీయ వైరం ఉంటే తమపై తీర్చుకోవాలి తప్ప రైతుల మీద కాదన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com